AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
ఆదివారం 15, జూన్ 2025 | సంపుటి : 15 సంచిక : 226 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/Ai | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure

# తారల సందడి



8లో

- అట్టహాసంగా గద్దర్ అవార్డుల వేడుక
- తరలివచ్చిన తెలుగు తారా లోకం
- అల్లు అర్జున్, బాలకృష్ణలకు రేవంత్ అవార్డుల అందచేత



తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం హైటెక్స్‌లో ఘనంగా మొదలైంది. దాదాపు దశాబ్దం తరవాత మళ్లీ సినిమా పండగ జరగడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు- పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజు, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. సినీ ప్రముఖులు బాలకృష్ణ, అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, నాగ్ అశ్విన్, సుకుమార్, మణితర్నం, సుహాసిని తదితరులు సందడి చేశారు.

# బ్లాక్ బాక్స్ సమాచారం కీలకం

- ఐదుగురితో కమిటీ
- బ్లాక్‌బాక్స్ విశ్లేషించాక అసలు విషయాలు గుర్తింపు
- భవిష్యత్‌లో ప్రమాదాలు జరక్కుండా లోతుగా అధ్యయనం
- కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు




వార్త 2లో

అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన దుర్ఘటనను పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానయాన భద్రతపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలిలో సహాయచర్యలు చేపట్టినట్లు తెలిపారు. గుజరాత్ ప్రభుత్వం, పౌరవిమానయాన శాఖ సంయుక్తంగా స్పందించినట్లు పేర్కొన్నారు.



వార్త 2లో

# బనకచర్ల దోపిడీకి అడ్డు కట్టేది !

- ముఖ్యమంత్రి, నీటిపారుదల మంత్రుల నిర్లక్ష్యం
- కేంద్రం చేయూతనిస్తుంటే ఎంపిలు ఏం చేస్తున్నారు
- నిలదీసిన మాజీమంత్రి హరీష్ రావు



వార్త 2లో

## బదిలీ అయినా చొప్పదండిలోనే ... నూనే శ్రీధర్ కేసులో విస్తు పోయే నిజాలు

# బిఆర్ఎస్ అధికారంలోకి రావాలంటే రేవంత్ సిఎంగా ఉంటేనే మేలు: కవిత

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఒక ఉద్యోగి అని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత తెలిపారు. రేవంత్ రెడ్డి ముందు ఆయన ఉద్యోగాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఆమె మీడియాతో చిట్ చాట్ సందర్భంగా, రేవంత్ రెడ్డికి పార్టీ అధినేతల అపాయింట్ మెంట్ దొరకట్లేదని తెలియజేశారు. బిఆర్ఎస్ మళ్లీ గెలవాలంటే రేవంత్ రెడ్డి సిఎంగా కొనసాగాలని చెప్పారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం జాగృతి తరపున పోరాటం చేశామని, ఈ నెల 17న మెదక్ లో బిసి రిజర్వేషన్లపై సమావేశం నిర్వహి స్తామని అన్నారు. ధర్నాలు, రైల్ రోకోలు, అవసరమైతే బంద్ కు పిలుపు ఇస్తామని, ఎవరూ కోర్టుకు వెళ్లే అవకాశం లేదని సూచించారు. నరేం ద్రమోడీని కలిసిన సిఎం రేవంత్ రెడ్డి బిసి బిల్లు గురించి కనీసం అడగలేదని, బిజెపికి కూడా బిసిలపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు.



వార్త 2లో

## నాలాల్లో పేరుకుపోయిన చెత్త తొలగింపు

వేగంగా పనులు పూర్తి చేయాలన్న హైడ్రా కమిషనర్

# ఏఐజి ఆసుపత్రిలో కేసీఆర్‌కు పరీక్షలు

జలుబు తదితర కారణాలతో వైద్య పరీక్షలు



వార్త 2లో

# జి-7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని మోడీ

నేటినుంచి మూడ్రోజుల పాటు విదేశీ పర్యటన



వార్త 2లో

# నాలాల్లో పేరుకుపోయిన చెత్త తొలగింపు

### వేగంగా పనులు పూర్తి

### చేయాలన్న హైడ్రా కమిషనర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

నగరంలోని నాలాల్లో పేరుకుపోయిన చెత్త తొలగింపు పనులు వేగవంతం చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. నాలాల్లో ఎక్కడా ఆటంకాలు లేకుండా చూడాలని, నాలా ఆక్రమణలుంటే తొలగించాలన్నారు. శుక్రవారం చింతల్‌బస్తీ మీదుగా సాగే బుల్కాపూర్ నాలా విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. చింతలబస్తీలో మూడ్రోజుల క్రితం తొలగించిన నాలా ఆక్రమణల కింద భారీగా పేరుకుపోయిన పూడికను తొలగించాలన్నారు. శంకర్ పల్లిలోని బుల్కాపూర్ చెరువు నుంచి వచ్చే నాలా మియాఖాన్ గడ్డ, జన్వాడ, ఖానాపూర్, కోకాపేట, నార్సింగి, పుప్పాలగూడ, మణికొండ, రాయదుర్గం, ఓయూకాలనీ, షేక్ పేట, బీజేఆర్ నగర్, మహాత్మాగాంధీ నగర్, హాఖీమ్సా విరాట్‌నగర్, బృందావన్ కాలనీ, టోలిచౌకి, మెహిదీపట్నం మిలటరీ ఏరియా, బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12, చింతలబస్తీ, తుమ్మలబస్తీ, ఖైరతాబాద్ మీదుగా హుస్సేన్ సాగర్‌కు వరదనీరును తీసుకువస్తుంది. చింతల్ బస్తీలో ఇటీవల హైడ్రా అధికారులు నాలాల కబ్జాలను తొలగించే సమయంలో ధ్వంసమైన వాటర్ బోర్డు మెయిన్ పైప్ లైన్ ను అధికారులు రిపేర్లు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించారు. ఈ పనులను ఎండీ అశోక్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హైడ్రా నాలా ఆక్రమణ తొలగింపు సందర్భంగా బంజారాహిల్స్ సంప్ ఔట్ లెట్ నుంచి మసాబ్ ట్యాంక్, ఏసీ గార్డ్స్ కు మంచినీటిని సరాఫరా చేసే 300 ఎంఎం డయా పైప్‌లైన్ దెబ్బతిన్నది. స్పందించిన అధికారులు రిపేర్లు పూర్తి చేసి సరఫరా పునరుద్ధరించారు. అంతకు ముందు ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉచిత ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేశారు.

# ఏఐజి ఆసుపత్రిలో కేసీఆర్‌కు పరీక్షలు

### జలుబు తదితర

### కారణాలతో వైద్య పరీక్షలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి వైద్య పరీక్షల కోసం వెళ్లారు. గత కొంత కాలంగా జలుబుతో బాధపడుతున్న కెసిఆర్ ఆరోగ్య పరీక్షల కోసం శనివారం ఉదయం ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. ఆయన వెంట కుటుంబసభ్యులు, మాజీ మంత్రి హరీష్ రావు, తదితరులు ఉన్నారు. శుక్రవారం కూడా ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకున్న కెసిఆర్ మరోసారి ఆస్పత్రికి వెళ్లారు. వైద్య పరీక్షలు పూర్తి అయిన తర్వాత నందీనగర్‌లోని నివాసానికి వెళ్లనున్నారు. ఐదు రోజుల పాటు- నందీనగర్ నివాసంలో కేసీఆర్ ఉండనున్నారు. ప్రతీ రెండు నెలలకు ఒకసారి కేసీఆర్ ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకుంటారు. గతంలో యశోదా ఆస్పత్రికి కేసీఆర్ తరచుగా వెళ్తుండేవారు. అయితే ఈసారి గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. నిన్న సాయంత్రం ఎర్రవల్లి ఫాంహౌస్‌లోని ఆయన నివాసం నుంచి హైదరాబాద్ వచ్చిన కేసీఆర్.. ఏఐజీ ఆస్పత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించారు. మళ్లీ ఈరోజు కూడా రావాల్సిందిగా వైద్యులు సూచించారు. వైద్యుల సూచనల మేరకు నేడు ఆస్పత్రికి వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. గడిచిన ఏడాదిన్నర కాలంగా కేసీఆర్ ఎర్రవల్లి ఫాంహౌస్‌లోని ఆయన నివాసంలోనే ఉంటు-న్నారు. అందుబాటు-లో ఉండాలని వైద్యులు చెప్పిన నేపథ్యంలో బంజారాహిల్స్‌లోని నందినగర్‌లోనే ఉండనున్నారు. ఇక కాళేశ్వరం కమిషన్ విచారణకు ఈనెల 11న మాజీ సీఎం హాజరైన విషయం తెలిసిందే. ఆ సమయంలో కూడా తనకు జలుబు ఉందని కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్‌కు చెప్పారు. ఓపెన్ కోర్టులో విచారణ వద్దని కేసీఆర్ కోరగా.. ఆయన వినతిని పరిగణలోకి తీసుకున్న కమిషన్ చైర్మన్ బహిరంగ విచారణను రద్దు చేశారు. ఇండోర్‌లోనే కేసీఆర్‌ను కమిషన్ ముఖాముఖిగా విచారించింది. ఇక అప్పటి నుంచి కూడా అనారోగ్యంతో కేసీఆర్ బాధపడు తున్నారు. ఈ క్రమంలో వైద్యపరీక్షల నిమిత్తం గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి మాజీ సీఎం కేసీఆర్ వెళ్లారు.

# బనకచర్ల దోపిడీకి అడ్డు కట్టేది !

### ముఖ్యమంత్రి, నీటిపారుదల మంత్రుల నిర్లక్ష్యం

### కేంద్రం చేయూతనిస్తుంటే ఎంపిలు ఏం చేస్తున్నారు

### నిలదీసిన మాజీమంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గోదావరి జలదోపిడీ జరుగుతుంటే ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లుగా ఉందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. దీనిని తక్షణమే అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాలను అక్రమంగా తరలించడానికి పోతిరెడ్డిపాడు ఎలా మారిందో.. గోదావరి జలాలను తరలించుకుపోవడానికి బనకచర్ల అలా ఉపయోగపడుతుందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై హరీశ్‌రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తుంటే తెలంగాణ సీఎం, నీటిపారుదలశాఖ మంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టు ఏపీ ప్రభుత్వం నిర్మిస్తుంటే.. మన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. ఇప్పటికైనా కళ్లు తెరవండి. ఇంకా ఎక్కువ నష్టం జరగక ముందే గోదావరి-బనకచర్లను అడ్డుకోండి. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఏ పోరాటానికైనా మేం మద్దతిస్తాం. మీరు ముందుకు రాకపోతే భారాస పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హరీశ్‌రావు తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఈ నెలాఖరుకు టెండర్లు పిలిచేందుకు సన్నద్ధమవుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిద్రపోతోంది. ఇరిగేషన్ శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉత్తుత్తి మాటలు మాట్లాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం పెట్టడానికి రావట్లేదు. కేటీఆర్, ప్రతిపక్ష నేతలపై ఎలా కేసులు పెట్టాలనే దానిపైనే ప్రభుత్వానికి ధ్యాస తప్ప మరోటి లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. గత రెండు కేంద్ర బడ్జెట్లు చూస్తే ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద.. తెలంగాణకు గుండు సున్నా. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే.. తెలంగాణకు సున్నా.. ఇదీ దిల్లీ పాలకుల వైఖరి అని విమర్శలు చేశారు. నిధుల్లో, నదుల్లో తెలంగాణకు అన్యాయం జరిగినా ఈ రాష్ట్రంలో ఉన్న 8మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది భాజపా ఎంపీలు నోరు విప్పడం లేదు. రాష్టానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రుల నుంచి ఎలాంటి స్పందన లేదు. గోదావరి- బనకచర్లకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం నిధులు ఇచ్చి సహకరిస్తోంది. తెలంగాణ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే హక్కు మీకు ఎవరు ఇచ్చారు. 2 టీ-ఎంసీల బాబ్లీ నీటి కోసం చంద్రబాబు 2008లో పెద్ద పోరాటం చేశారు. 200 టీఎంసీలతో అక్రమ ప్రాజెక్టు కడుతుంటే తెలంగాణ ప్రభుత్వం ఎంత పోరాటం చేయాలి. రాజకీయాల కంటే రాష్ట్ర భవిష్యత్తే భారాసకు ముఖ్యం అన్నారు.

# బ్లాక్ బాక్స్ సమాచారం కీలకం

### వివిధ రంగాల నిపుణులతో

### ఉన్నతస్థాయి దర్యాప్తు

### బ్లాక్‌బాక్స్ విశ్లేషించాక అసలు

### విషయాలు గుర్తింపు

### భవిష్యత్‌లో ప్రమాదాలు

### జరక్కుండా లోతుగా

### అధ్యయనం

### కేంద్ర విమానయానశాఖ

### మంత్రి రామ్మోహన్ నాయుడు





**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన దుర్ఘటనను పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానయాన భద్రతపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం దిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలిలో సహాయచర్యలు చేపట్టినట్లు తెలిపారు. గుజరాత్ ప్రభుత్వం, పౌరవిమానయాన శాఖ సంయుక్తంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే మంటలార్పి.. మృతదేహాలను అక్కడి నుంచి తరలించాం. దుర్ఘటనపై విచారణకు తక్షణమే ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే మరికొంత మంది సభ్యులనూ బృందంలో చేరుస్తాం. శుక్రవారం సాయంత్రం ఘటనాస్థలిలో బ్లాక్స్‌బాక్స్ దొరికింది. దానిని విశ్లేషించిన తర్వాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుందని అన్నారు. అందులో ఏముందో తెలుసుకునేందుకు మేమూ ఆతృతగా ఎదురుచూస్తున్నాం. దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాల బాధను అర్థం చేసుకోగలను. నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. ఆ బాధ నాక్కూడా తెలుసు. హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. ప్రత్యేక అధికారులతో, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశాం. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ సభ్యులు దోహదపడతారు. నిపుణుల విచారణ పూర్తయ్యాక తగిన సమయంలో మీడియాకు సమాచారమిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని భావిస్తున్నాం. అంతేకాకుండా బోయింగ్ 787 సిరీస్‌ను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించాం అని రామ్మోహన్ నాయుడు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. విమాన ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. గడిచిన రెండు రోజులు భారంగా గడిచిందని.. ప్రమాదంలో ఎవరైనా చనిపోతే ఆ కుటు-ంబం అనుభవించే బాధ తనకు ప్రత్యేకంగా తెలుసన్నారు. విమాన ప్రమాదం జరిగిన వెంటనే నేను సంఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపట్టాం. ప్రమాదం స్థలాన్ని పరిశీలించాను. గుజరాత్ ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టింది. పౌర విమానయాన శాఖ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుందన్నారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెడికల్, ఫోరెన్సిక్, టీమ్‌లతో పాటు ఐదుగురితో ఏఐబీ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. బ్లాక్ బాక్స్‌ను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నామని... అందులో ఉన్న సమాచారం కీలకంగా మారనుందని తెలిపారు. బ్లాక్ బాక్స్‌లో ఉన్న సమాచారం రానున్న రోజుల్లో కీలకమని చెప్పుకొచ్చారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి చైర్మన్ నేతృత్వంలో కమిటీ- వేసినట్లు- తెలిపారు. హోంశాఖ కార్యదర్శి, సివిల్ ఏవియేషన్ సెక్రటరీ, గుజరాత్ అధికారులు, పోలీసు కమిషనర్ అహ్మదాబాద్, స్పెషల్ డైరెక్టర్ ఐబీని ఈ కమిటీలో నియమించినట్లు చెప్పారు. విమానాశ్రయం నుంచి 2 కి.మీ దూరం వెళ్లిన తర్వాత.. 650 అడుగుల ఎత్తులో ఉన్నప్పుడే విమానం కూలిపోయినట్లు- పౌరవిమానయాన శాఖ కార్యదర్శి తెలిపారు. అహ్మదాబాద్ ఏటీసీకి పైలట్ మేడే కాల్ ఇచ్చారు. విమాన సిబ్బందిని ఏటీసీ సంప్రదించినా స్పందన రాలేదు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయబృందాలు ఘటనాస్థలికి చేరాయి. రెండు గంటల్లో ఉన్నతాధికారుల బృందమంతా ఘటనాస్థలికి చేరుకుంది. గుజరాత్ ప్రభుత్వం తక్షణమే స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించింది. సాయంత్రం 6 గంటలయ్యేసరికి అగ్నిమాపక శాఖ మంటలార్పేసింది. ఎస్‌వోపీ ప్రకారం.. తక్షణమే విచారణకు ఆదేశాలు ఇచ్చాం అని ఆయన వివరించారు. అహ్మదాబాద్‌లో ఈనెల 12న జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటన యవత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ప్రమాదంలో మొత్తం 241 మంది ప్రాణాలు కోల్పోగా.. ఒక్కరు మాత్రం మృత్యుంజయుడిగా నిలిచాడు.

# బదిలీ అయినా చొప్పదండిలోనే ... నూనె శ్రీధర్ కేసులో విస్తు పోయే నిజాలు

### ఉన్నతాధికారి ఆదేశాలను

### బేఖాతర్ చేసినట్లు గుర్తింపు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అక్రమాస్తుల కేసులో అరెస్ట్ అయిన కాళేశ్వరం ఎస్ఈసీ నూనె శ్రీధర్ వ్యవహారంలో సంచలన అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. నూనె శ్రీధర్ వ్యవహారంలో మరి కొంతమంది ఇరిగేషన్ అధికారుల పాత్ర ఉన్నట్టుగా ఏసీబీ దర్యాప్తులో బయటపడింది. 2024 జూన్ 27న నూనె శ్రీధర్‌ను ఇరిగేషన్ చీఫ్ ఆఫీస్‌లో రిపోర్ట్ చేయాలని ఇరిగేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా ఆదేశించారు. అయితే ఇరిగేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆదేశాలను కూడా నూనె శ్రీధర్ పక్కకు పెట్టినట్లు తెలుస్తోంది. ట్రాన్స్‌ఫర్ అయినప్పటికీ కూడా ఏడాది పాటు చొప్పదండిలోనే ఈఈగా శ్రీధర్ పని చేస్తున్నట్లు ఏసీబీ గుర్తించింది. ఈఎన్‌సీ అనిల్ ఆదేశాల మేరకే శ్రీధర్ అక్కడే పని చేసినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నూనె శ్రీధర్‌కు ఈఎన్‌సీ అనిల్‌కు ఉన్న సంబంధాలపై ఏసీబీ ఆరా తీస్తోంది. ఇరిగేషన్ చీఫ్‌గా ఉండి ప్రిన్సిపాల్ సెక్రటరీ చేసిన ట్రాన్స్‌ఫర్‌ను కూడా ఆపినట్టు- అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో నూనె శ్రీధర్‌ను కస్టడీకి తీసుకుని విచారించాలని ఏసీబీ నిర్ణయించింది. అలాగే ఈఎన్‌సీ అనిల్ పాత్రపైనా ఏసీబీ విచారణ జరిపే అవకాశం ఉంది. అక్రమాస్తుల కేసులో నూనె శ్రీధర్‌ను ఏసీబీ అరెస్ట్ చేయగా.. ఆయన చంచల్ గూడ జైలులో ఉన్నారు. శ్రీధర్‌కు సంబంధించిన అంశాలపై ఏసీబీ అధికారులు చాలా లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఎవరెవరితో సత్సంబంధాలు ఉన్నాయి, ఇరిగేషన్ శాఖ అధికారులతో నూనె శ్రీధర్‌కు ఉన్న సంబంధాలు ఏంటి.. ఇతనికి ఎవరైనా సహకారం అందించారా అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. ఈ సమయంలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇటీవల శ్రీధర్‌కు సంబంధించి సుమారు 20 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ సమయంలో కీలకమైన పత్రాలు, ఆస్తుల చిట్టాను స్వాధీనం చేసుకున్నారు. కొన్ని రోజుల క్రితం ఎంతో గ్రాండ్‌గా శ్రీధర్ తన కుమారుడి వివాహం జరిపించారు. హైదరాబాద్‌లో హల్దీ, సంగీత్ ఫంక్షన్లు నిర్వహించగా.. థాయిలాండ్‌లో వివాహం జరిపించారు. ఇందుకోసం శ్రీధర్ కోట్లు కుమ్మరించినట్లు తెలుస్తోంది. అయితే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న శ్రీధర్‌కు ఇంత భారీ మొత్తంలో ఆస్తులు, ఆదాయం ఎలా సమకూరింది అనే అంశాలపై ఏసీబీ దృష్టి సారించింది.

# జి-7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని మోడీ

### నేటినుంచి మూడ్రోజుల పాటు విదేశీ పర్యటన

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం నాడు మూడు దేశాల పర్యటనకు వెళ్తున్నారు. ఈనెల 15-16 తేదీల్లో సైప్రస్ లో పర్యటిస్తారు. 16-17 తేదీల్లో కెనడాలోని జీ-7 సదస్సులో పాల్గొంటారు. 18న క్రొయేషియా లో పర్యటిస్తారు. కేంద్ర విదేశాంగ శాఖ శనివారంనాడు ఈ వివరాలను వెల్లడించింది. ఎంఈఏ వివరాల ప్రకారం, సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి మోదీ ఈనెల 15-16 తేదీల్లో ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. రెండు దశాబ్దాలుగా ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో చర్చల అనంతరం లిమాసోల్‌లో వ్యాపార దిగ్గజాలను ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తారు. రెండు దేశాల మధ్య దౌపాక్షిక సంబంధాల పటిష్టతకు మోదీ పర్యటన దోహదం కానుంది. అనంతరం కెనడాకు మోదీ బయలుదేరి వెళ్తారు. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఆహ్వానం మేరకు జూన్ 16-17 తేదీల్లో జరిగే జీ-7 సదస్సులో మోదీ పాల్గొంటారు. జీ-7 సదస్సులో మోదీ పాల్గొనడం వరుసగా ఇది ఆరోసారి. సదస్సు సందర్భంగా పలు ద్వైపాక్షిక సమావేశాల్లోనూ ప్రధాని పాల్గొంటారు. ప్రధాని తన పర్యటన చివర్లో క్రొయేషియాలో పర్యటిస్తారు. క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెంకోవిక్ ఆహ్వానం మేరకు జూన్ 18న ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. క్రొయేషియాలో భారతదేశ ప్రధానమంత్రి ఒకరు పర్యటించనుండటం ఇదే మొదటిసారి. ద్వైపాక్షిక సంబంధాల్లో ప్రధాని పర్యటన ఒక మైలురాయి కానుంది. ప్రధాని ప్లెంకోవిక్, అధ్యక్షుడు జోరన్ మిలనోవిక్‌తో మోదీ సమావేశమవుతారు. యూరోపియన్ యూనియన్ భాగస్వాములతో మరింత పటిష్ట బంధాల గురించి చర్చిస్తారు.

# ముగ్గురు మంత్రులకు ఛాంబర్ల కేటాయింపు

### త్వరలోనే అధికారిక విధుల్లోకి మంత్రులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ మంత్రివర్గంలో కొత్తగా చేరిన మంత్రులకు సచివాలయంలో చాంబర్ల ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ జీఏడీ చాంబర్ల కేటాయింపుపై ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల మంత్రివర్గంలోకి తీసుకున్న అడ్లూరి లక్ష్మణ్‌కు సచివాలయ మొదటి అంతస్తులో 13, 14, 15, 16 నంబర్ గదులు కేటాయించగా, మంత్రి వివేక్ వెంకటస్వామికి రెండో అంతస్తులో 20, 21, 22 నంబర్ గదులు లభించాయి. వాకిటి శ్రీహరికి రెండో అంతస్తులోనే 26, 27, 28 నంబర్ గదులు కేటాయించారు. ఇప్పుడు చాంబర్లు కేటాయింపుతో వీరు త్వరలోనే తమ శాఖల అధికారిక బాధ్యతలను స్వీకరించనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే వారికి శాఖల కేటాయింపులు కూడా పూర్తయ్యాయి. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ అభివృద్ధి, గిరిజన, మైనారిటీ- సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత వంటి సామాజిక రంగాలకు సంబంధించిన కీలక శాఖలు అప్పగించగా, వివేక్ వెంకటస్వామికి కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, మైనింగ్, జియాలజీ వంటి పారిశ్రామిక రంగాల శాఖలు లభించాయి. వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, క్రీడలు, యువజన సేవల శాఖలు కేటాయించారు. ఈ నేపథ్యంలో సచివాలయంలో వీరికి కేటాయించిన కొత్త కార్యాలయాలు త్వరలో బిజీగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. కొత్త మంత్రులతో కార్యాలయాల్లో కార్యకలాపాలు ఊపందుకునే అవకాశం ఉంది.

# వంద రోజుల కార్యాచరణ విజయవంతం చేద్దాం

## నగరాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుదాం

## కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి

**వరంగల్, అక్షిత బ్యూరో:**



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్ పోచం మైదాన్ లో నగరపాలక సంస్థ నిర్వహిస్తున్న 100 రోజుల కార్యాచరణలో భాగంగా తడి చెత్త పొడి చెత్త పచ్చ,నీలం రంగు డబ్బాలో వేసి మున్సిపల్ కార్పొరేషన్ నుండి వచ్చే చెత్త బండిలో వేయాలని అలాగే చిన్నపిల్లల వాడి పడవేసిన గుడ్డలు గాని ప్రమాదకరమైన సూదులు మెడికల్ సంబంధించిన వస్తువులు ఇతరత్రా ఏవైనా ఉంటే ఎర్ర డబ్బాలో వేయాలని ద్వారా పర్యావరణం సమతుల్యతగా ఉంచడంతోపాటుగా తడి చెత్త పొడి చెత్త ప్రమాదకర చెత్త వేరు చేయడానికి సులభంగా ఉంటుందని అన్నారు. అలాగే కోతులు కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలని చిన్నపిల్లలను వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేందుకు వాడకుండా ఉన్నటువంటి నీళ్లతోట్లను డ్రమ్ములను పూర్తిగా శుభ్రం చేసి వాటిని వాడకుండా ఉన్నట్లయితే బోర్లేసి ఉంచాలని తద్వారా దోమలు ప్రబలకుండా ఉండి రోగాల బారిన పడకుండా ఉంటామని అన్నారు. ప్రాణవాయువును కాపాడుకునేందుకు అందరూ చెట్లను నాటి వాటిని కాపాడుకోవాలని లేకపోతే పర్యావరణం పూర్తిగా దెబ్బతిని శ్వాస తీర్చుకునేందుకు కూడా గాలి ఉండదని అందుకోసమే హరితహారం లో భాగంగా అందరూ చెట్లను నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ చేపడుతున్న ఈ 100 రోజుల కార్యక్రమాల్లో భాగంగా పారిశుధ్యం మంచినీరు వీధి దీపాలు పర్యావరణం ఆరోగ్యం సమతుల్యత వంటి కార్యక్రమాలను రోజుకు ఒకటి చొప్పున నిర్వహిస్తూ వందరోజుల కార్యక్రమాన్ని విజయవంతం ప్రతి ఒక్క వ్యక్తి భాగస్వామి అయి వీటిని పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ భాస్కర్ జవాన్ శివ సంజయ్ పారిశుధ్య సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నిరుపేద మృతుడి కుటుంబానికి రూ.10000/- ఆర్థిక సహాయం

## - అందజేసిన కందిమల్ల గోపాల్ రెడ్డి



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

మండలంలోని నీర్నెంల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సుర్వి స్వామి(వాటర్ ప్లాంట్) అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న కందిమల్ల యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి, మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యం కల్పించి అనంతర రూ.10000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల నరసింహ, మండల నాయకులు చల్ల సత్య ప్రకాష్, మాజీ వార్డ్ నెంబర్ నాగటి మహేష్, యువజన నాయకులు సుర్వి శివ కుమార్, చిప్పలపల్లి రామచంద్రం, బెల్లం సత్తయ్య, ముత్యాల శివ, చల్లా ఆనంద్, చల్ల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి హన్వితకు ముఖ్య మంత్రి సహాయ నిధి అందించిన మంత్రి కొండా సురఖ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ దేశాయిపేటకు చెందిన కొత్త రాకేశ్ కుమార్తె హన్విత పటేల్ ప్రిమేచుర్ సంబంధిత సమస్యలతో పుట్టిన నేపథ్యంలో ఆసుపత్రి ఖర్చులు పెద్ద ఎత్తున కాగా సీఎంఆర్ఎఫ్ కింద లక్షా 20 వేల చెక్కును పాప తల్లిదండ్రులకు అందించిన అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ ఈ సందర్భంగా పాప కుటుంబీకులు శనివారం మంత్రి కొండా సురేఖ ని కలిసి కృతజ్ఞతలు తెలుపగా ఆ చిన్నారికి భవిష్యత్ లో ఎటువంటి ఆరోగ్య సమస్య ఉన్నా తనను సంప్రదించాలని తప్పకుండా సహాయం అందిస్తానని పాప తల్లితండ్రులకు తెలిపారు.

# మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం డేవిడ్ కుమార్



**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేటజిల్లాకేంద్రంలోశనివారం చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం లో మహా ధర్నాకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరన. సందర్భంగా ఎం.డేవిడ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ దేశంలోదండకారణ్యం ప్రాంతంలోసాయిధపోలీ సులతోపాటు, కేంద్ర పార మిలటరీ సాయిదా బలగాలతో క్యాంపులు పెట్టి నిరంతరం కుంబింగ్ ఆపరేషన్లతోఆదివాసీలను, మావోయి స్టులను అత్యంత క్రూరంగాహత్యాకాండకొనసాగించడంను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇప్పటికే 540 మంది పైగా సం వత్సరం కాలంలో రాజ్యాంగానికి, చట్టాలకువి రుద్ధంగా హత్యగావించారని అన్నారు. 2026 మార్చి 31 వరకు దేశంలో నక్సలైట్లు లేకుండా నిర్మూలిస్తామని డెడ్ లైన్ ప్రకటిస్తూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటున్నారని అన్నారు. పాకిస్తాన్ తో శాంతి చర్చలు జరపడానికి సిద్ధపడిన మోడీ ప్రభుత్వం ఈ దేశంలో భిన్న రాజకీయ అభిప్రాయాలు కలిగి పోరాటలనుకొ నసాగిస్తున్నమావోయిస్టులతో ఎందుకు శాంతి చేతలు జరపరని ప్రశ్నించారు. దేశంలో సాయుధ ఘర్షణల్లో ఇరువైపులా కారణ నష్టంజరగకుండాని వారి ంచాల్సిన బాధ్యత మోడీ ప్రభుత్వం పై ఉందని తక్షణమే శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఈనెల 17న హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద జరిగే మహా ధర్నాను లో పెద్ద సంఖ్యలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శిఅలుగుబెల్లి వెంకటరెడ్డి, పి టి ఎస్ యు జిల్లా అధ్యక్షులు పుల్లూరు సింహాద్రి, పి ఓ డబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి రామలింగమ్మ, పిడిఎస్ యు జిల్లానాయకులు మందడి శ్రీధర్, పి వై ఎల్ నాయకులు దూదిపాల ప్రవీణ్,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ ఎమ్మెల్యే పల్లా త్వరగా కోలుకోవాలని... రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు....



**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

ఎర్రవల్లి కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో గాయపడి... సోమాజిగూడలోని యశోద హాస్పిటల్ లో... చికిత్స పొందుతున్న... జనగామ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని... కట్కూరు రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో... వి ఎస్ ఆర్ నగర్ మాజీ సర్పంచ్ కోనేటి స్వామి ఆధ్వర్యంలో... బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోనేటి స్వామి మాట్లాడుతూ... శ్రీ రాజరాజేశ్వర స్వామి కృపతో త్వరగా కోలుకొని... ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. జనగామ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం నిత్యం పరితపించే నాయకుడు... విద్యా ప్రదాత... ఆరోగ్య ప్రదాత... జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి నియోజకవర్గ ప్రజల దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. త్వరగా కోలుకొని ప్రజల ముందుకు రావాలని భగవంతుని వేడుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు కళ్యాణం ధనంజయ్, కుమార్, కోనేటి నరేష్, శ్రీరాముల హరి, యోగిరాం, జిట్ట శ్రీకాంత్, రజినీకాంత్, పాల్గొన్నారు.

# మహిళలకు అండగా సఖి కేంద్రం.



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

మహిళల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని సఖి కేంద్రాల ద్వారా బాధిత స్త్రీలకు అండగా నిలుస్తుందని సూర్యాపేట సఖి కేంద్రం కేస్ వర్కర్ పి. భవాని తెలిపారు సూర్యాపేట మండల పరిధిలోని శనివారం ఎండ్లపల్లి , రామారం, రత్నపురం, ఉపాధి హామీ కూలీలకు సఖి కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గృహహింస, వరకట్నం, ప్రజలు పనిచేసే చోట లైంగిక వేధింపులు, ఆడపిల్లల అమ్మకం, ఆడపిల్లల అక్రమ రవాణా, ఇతరుల నుంచి సమస్యలు ఎదుర్కొనే అతివలు, బాలికలకు భరోసా కల్పిస్తున్నామని కౌన్సిలింగ్ నిర్వహిస్తూ అవసరమైన వారికి పోలీసుల సేవలు, న్యాయపరమైన సేవలు ఉచితంగా అందిస్తూ కష్టాల కడలినుంచిఒడ్డుకుచేరుస్తున్నామని మహిళలకు ఏ కష్టం వచ్చినా హెల్ప్ లైన్ నెంబర్ 181 కు కాల్ చేసి సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ నిర్వాహకులు, కూలీలు పాల్గొన్నారు.

# జిల్లాలో రోట వైరస్ వ్యాక్సిన్ ప్రారంభం

## డీ,ఎం,హెచ్,ఓ డా, సాంభశివరావు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

శనివారం వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేశాయిపేటలో రోట వైరస్ వ్యాక్సిన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూనోటి ద్వారా ఇచ్చే ఒక రోటా వైరస్ వ్యాక్సిన్ ఒక్క వాయల్లో 2 డోసేస్ ఉంటాయని బిడ్డ పుట్టిన 6 ,10,14 వారాల వయసులో ఈ వ్యాక్సిన్ ఇస్తారనీ,తీవ్ర నీళ్ల విరేచనాలు వాంతులు ,జ్వరం, కడుపునొప్పి, మూత్ర విసర్జన బరువు తగ్గడం లాంటి వాటిని నిరోధించడం కోసం రోటా వైరస్ వ్యాక్సిన్ చాలా ఉపయోగపడుతుంది అని తెలిపినారు. జిల్లాలో అర్హత కలిగిన పిల్లలందరికీ ఈ వ్యాక్సిన్ శనివారం నుండి ప్రారంభించామని తెలిపినారు. తర్వాత గీసుకొండ మండల పరిధిలోని కొమ్మాల, సింగ్య తండా లలో పర్యటించి వ్యాక్సినేషన్ కేంద్రాలను పరిశీలించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది సూచనలతో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ వ్యాక్సిన్ తమ పిల్లలకు ఇప్పించాలని



కోరినారు. ఈ కార్యక్రమంలో ఇమ్యునైజే షన్ అధికారి డాక్టర్ ప్రకాష్, వైద్యాధికారులు, సీసీ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా ఇవ్వాలి

## మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట పట్టణంలోని 13వ వార్డు గాంధీ నగర్ నందు సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి హాజరు ఆయిన మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని యెడల మరియు రానున్నవర్షా కాలం దృష్ట్యా వర్షపు,మురికి నీరు నిల్వ వున్నచో దోమలు పెరగడంతో పాటు సీజనన్,వ్యాధులుడెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ ఇతరత్ర వ్యాధులు ప్రబలి అనారోగ్య పరిస్థితులు వొచ్చునని అట్టి వ్యాధులు రాకుండా ముందస్తూ చర్యలు తీసుకొనిపరిసరాలుపరిశుభ్రంగా ఉంచుకోవాలి అని,పట్టణ ప్రజలు తమ ఇండ్లలోని కూలర్లు,టైర్లు ,చెట్ల తొట్టిలలో మరియు నీరు నిల్వ వుండు ప్రాంతాలలో మురికినీరు నిల్వ లేకుండా మరియు అట్టి వాటిలో దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలనిఅన్నారు,ఎప్పటి కప్పుడు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు,రానున్న వర్షా కాలము దృష్ట్యా శిధిలావస్థలో ఉండి కూలిపోవడానికి సిద్ధంగా వున్న ఇండ్లలో ప్రజలు నివసించ కుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లి నివ సించాలి అని అన్నారు,అదే విధంగా గృహ,వాణిజ్య ,వ్యాపార సంస్థల వారు తమ ఇండ్ల లోని చెత్తను తడి ,పొడి,హానికర మయిన చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలి అన్నారు,వార్డు లో మున్సిపాల్టీ సరఫరా చేయు నీటి లో క్లోరిన్ టెస్టింగ్ చేయించుటజరిగింది.మరియు మురికి కాలువలలో నీరు నిలువ గల ప్రాంతాలలో దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వెయిట జరిగింది నిరుపేద మహిళలను గుర్తించి వారిని స్వయం సహాయక గ్రూప్ గా ఏర్పాటు చేయుటకు మహిళలకు అవగాహన కల్పించుట జరిగింది.మరియు చిరు వ్యాపారాలు చేసుకొనే వారికీ గుర్తించి స్ట్రీట్ వెండర్ సంఘలు చేయుటకు ప్రతి పాదనలు తీసుకోవడం జరిగింది,మరియు వ్యాపార సంస్థలను గుర్తించి ట్రేడ్ లైసెన్స్ వసూలు చేయడం తో పాటు రానున్న వర్షా కాలం ను దృష్టిలో పెట్టుకొనిశిధిలావస్తలో కూలి పోవడానికి సిద్ధంగా వున్న భవనాల వారికీ నోటీసు లు జారీచేయుట జరిగింది అన్నారు ,ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వట్టైరేణుక, మున్సిపల్ డీ.ఇ సత్యారావు,సానిటరీఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,టీఎంసీ శ్వేత,వార్డ్ అధికారి నరేష్ ఎన్విరాన్ మెంట్ఇంజనీర్, శివ ప్రసాద్, వార్డ్ అధికారి బానోత్ నరేష్ జవాన్ రఫీ మహిళ సంఘము సభ్యులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



# పెండింగ్ వేతనాలు విడుదల హర్షం వ్యక్తం చేసిన ఉద్యోగులు

**నడిగూడెం, అక్షిత న్యూస్:**

ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో అవుట్ సోర్సింగ్ పద్ధతి లో ఉద్యోగం చేస్తున్న ఉద్యోగులకు ఆరు నెలలు గా జీతాలు రాక కుటుంబ పోషణ కష్టం గా మారుతున్న సమయం లో శనివారం ఉద్యోగులకు ప్రభుత్వం మూడు నెల ల జీతాలు విడుదల చేయడం తో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌర సరఫరా ల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లకు ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తేజ ఏజెన్సీ ఆధ్వర్యంలో పెండింగ్ జీతాల విడుదల కు కృషి చేసిన కోదాడ డివిజన్ అధ్యక్షులు కాసాని శివ కృష్ణ ను నడిగూడెం మండల కేంద్రం లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు సన్మానించారు.ఈ కార్యక్రమం లో వీరబాబు, లక్ష్మి నారాయణ, యాకుబ్ పాషా, మందుల గోపి, భార్గవ్, మైసూర్, రాకేష్, శేఖర్,సాయి, వినోద్, గణేష్ తదితరులు ఉన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# వియత్నాం పునరేకీకరణకు 50 ఏళ్ళు

## సంపాదకీయం...

ఈ ఏడాది ఏప్రిల్ 30న వియత్నాం జాతీయ పునరేకీకరణ 50వ వార్షికోత్సవాలను జరుపుకుంది. 1975 ఏప్రిల్ 30న అమెరికన్ సామ్రాజ్యవాదం ఓడిపోయి వియత్నాం నుండి పూర్తిగా వైదొలగింది. వియత్నాం పునరేకీకరణ కోసం, స్వాతంత్ర్యం, స్వేచ్ఛ కోసం 30 సంవత్సరాలపాటు పట్టు విడవకుండా సాగించిన పోరాట ఫలితమది. ఆ గడ్డ మీద దాదాపు ఒక శతాబ్దం పాటు సాగిన వలస పాలనకు ముగింపు పలికి జాతీయ స్వాతంత్ర్యం సోషలిజం నిర్మించే ఒక కొత్త యుగానికి ఆ పోరాటం తెర తీసింది. సైగాన్ నగరం (ప్రస్తుతం హెూచిమిన్ నగరం) విముక్తి చెందడం అనేది అమెరికాకు సైనికపరంగా ఓటమి మాత్రమే కాదు. అది కమ్యూనిస్టులు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగించిన జాతీయ విముక్తి పోరాటానికి సంకేతంగా నిలుస్తుంది. దక్షిణ వియత్నాంలో అమెరికా చేతుల్లోని కీలుబొమ్మ ప్రభుత్వం మొత్తంగా కూలిపోయింది ఆ రోజునే. వియత్నాంలోని శ్రామిక ప్రజలు, రైతాంగం, అక్కడి ఫ్యూడల్-పెట్టుబడిదారీ ప్రభుత్వ దోపిడీకి వ్యతిరేకంగా, విదేశీ ఆధిపత్యానికి వ్యతిరేకంగా సాగించిన విప్లవ పోరాటం ఈ వియత్నాం యుద్ధం. సోషలిస్టు పాలన కింద మొత్తం వియత్నాం మళ్ళీ ఐక్యం కావడం అమెరికన్ సామ్రాజ్యవాదానికి ఒక నిర్ణయాత్మక విఘాతం.




### చారిత్రిక నేపథ్యం

వియత్నాం ఫ్రెంచి సామ్రాజ్యవాదుల ఆధిపత్యంలో 1887 నుంచి 1954 దాకా కొనసాగింది. ఆ ఫ్రెంచి సామ్రాజ్యవాదులకు స్థానిక భూస్వాములు అండగా నిలిచారు. ఆ దన్నుతో అక్కడినుండి ఫ్రాన్స్ రబ్బరు, ధాన్యం, ఖనిజాలను కొల్లగొట్టింది. హెూచిమిన్ నాయకత్వంలో వియత్ మిన్హ్ (వియత్నాం స్వాతంత్ర్యం కోసం ఏర్పడిన లీగ్) అణగారిన రైతాంగాన్ని సమీకరించింది. గొప్ప యోధుడుగా చరిత్ర ప్రసిద్ధికెక్కిన జనరల్ వో ఎన్‌గుయెన్ నాయకత్వంలో దీన్ బీన్ ఫు వద్ద జరిగిన యుద్ధంలో వియత్ మిన్హ్ విజయం సాధించింది. ఆ యుద్ధంలో ఫ్రెంచి సైన్యాలు ఓడిపోయి వియత్నాం నుండి వైదొలగాయి. వియత్ మిన్హ్ విజయం అనంతరం, కమ్యూనిస్టు శక్తులు అక్కడ బలపడుతున్నాయని, వాటి ప్రభావం ప్రజలపై బలంగా పడుతోందని గాభరా పడిన అమెరికా తన హీనమైన పాత్రను పోషించడం మొదలుపెట్టింది. వియత్నాంను రెండుగా చీల్చింది. ఉత్తర వియత్నాం కమ్యూనిస్టుల నాయకత్వంలోను, దక్షిణ వియత్నాం (దీనినే రిపబ్లిక్ ఆఫ్ వియత్నాం అనేవారు) అమెరికా పెత్తనంలో నడిచే రాజ్యంగాను వియత్నాం చీలిపోయింది. 1956 నాటికల్లా వియత్నాంను మొత్తం ఏకం చేస్తానని అమెరికా హామీ ఇచ్చింది. కాని ఆ హామీని ఉల్లంఘించి దక్షిణ వియత్నాంలో తన కీలుబొమ్మ అయిన ఎన్గో దిన్‌దీన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ ప్రభుత్వం భూస్వాములకు, వారి ఫ్యూడల్ అణచివేతకు పూర్తి మద్దతునిస్తూ రైతాంగాన్ని అణగదొక్కసాగింది. హెూచిమిన్ నాయకత్వం లోని వియత్ మిన్హ్ దేశాన్ని మళ్ళీ ఒక్కటిగా చేయడం కోసం, అమెరికన్ సామ్రాజ్యవాదం అండదండలతో సాగుతున్న ఫ్యూడల్-పెట్టుబడిదారీ దోపిడీని అంతం చేయడం కోసం పని చేసింది. ఇందుకోసం ఒకే సమయంలో రెండు రకాల వ్యూహాత్మక కర్తవ్యాలను చేపట్టాలని నిర్ణయించింది. ”ఉత్తర భాగంలో సోషలిస్టు విప్లవాన్ని నిర్మించడం, దక్షిణ భాగంలో ప్రజల జాతీయ ప్రజాతంత్ర విప్లవాన్ని సాధించడం, అందుకోసం ఆక్రమణదారుల్ని తరిమేసేవరకూ పట్టుదలగా పోరాడడం” అనేవే ఆ రెండు కర్తవ్యాలూ. దేశంలో 50 శాతం భూమి కేవలం 2 శాతం భూస్వాముల చేతుల్లో ఉంది. ఆ భూమిపైనే తమ మనుగడ కోసం ఆధారపడిన రైతాంగాన్ని ఈ రెండు శాతం భూస్వాములు దోపిడీ చేస్తున్నారు. ఆ రైతుల్ని సంఘటితం చేయడం ముఖ్యమైన కర్తవ్యంగా మారింది. జాతీయ విముక్తి సంఘటనను కమ్యూనిస్టు పార్టీ ఏర్పరచింది. దాని ఆధ్వర్యంలో పాలక వర్గాలకు, సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపింది. భూస్వామ్య విధానం రద్దు, దున్నేవానికే భూమి, సామ్రాజ్యవాదుల్ని దేశం నుండి వెళ్ళగొట్టడం అనే నినాదాలతో రైతాంగాన్ని కదిలించింది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ పోరాటం సాగుతూన్నప్పుడే. పట్టణాల్లో అప్పుడప్పుడే రూపొందుతున్న కార్మికవర్గాన్ని కూడా కమ్యూనిస్టులు సంఘటితం చేశారు. సైగాన్ లోని కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి, దాని చుట్టూ అప్పుడే ఆవిర్భవిస్తున్న మధ్య తరగతిని సమీకరించారు. ఈ ప్రయత్నాల ఫలితంగా పట్టణ ప్రాంతాల్లో కూడా కమ్యూనిస్టులు తమకు మద్దతుగా పునాదిని నిర్మించుకోగలిగారు. ఆ కాలంలో పలు నిరసన ఉద్యమాలు పట్టణాల్లో ఆ కారణంగానే నిర్వహించగలిగారు. 1968లో ట్రెట్ వద్ద చేసిన ఎదురుదాడి, గ్రామీణ సైగాన్ వద్ద ఉన్న 'కు చి' సొరంగాల వద్ద సాగిన గెరిల్లా పోరాటాలు సామ్రాజ్యవాదాన్ని, భూస్వామ్య పెత్తందార్లను నిర్ణయాత్మకంగా దెబ్బ తీశాయి. ఈ పోరాటాలు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన సంఘటనలు. అమెరికాకు వ్యతిరేకంగా వియత్నాం పోరాటానికి మద్దతుగా అంతర్జాతీయంగా సంఘీభావం వెల్లువెత్తింది. ఇది అమెరికన్ సామ్రాజ్యవాదం ఓటమిలో ఒక కీలక పాత్ర పోషించింది. తమ స్వంత ప్రభుత్వాన్నే ధిక్కరిస్తూ అమెరికాలోని అనేకమంది అభ్యుదయవాదులు వియత్నాం ప్రజలకు సంఘీభావం ప్రకటించారు. మన దేశంతోబాటు ప్రపంచంలోని అనేక దేశాల్లో సాగిన సంఘీభావ ఉద్యమాలు పోరాటంలో ఉన్న వియత్నాం ప్రజల పోరాట స్ఫూర్తిని మరింత పెంచాయి. అటు సోవియట్ యూనియన్, ఇటు చైనా వియత్నాం పోరాటానికి అందించిన సహాయం మరువరానిది. ఈ అంశాలన్నీ తోడై చివరికి అమెరికన్ సామ్రాజ్యవాదం ఓటమికి, దాని కీలుబొమ్మ ప్రభుత్వం దక్షిణ వియత్నాంలో పతనం అవడానికి దారి తీశాయి. సైగాన్ లోని అమెరికన్ రాయబార కార్యాలయ భవనం పైన ఆ సిబ్బందిని ఖాళీ చేయించడానికి దిగుతున్న హెలికాప్టర్ల చిత్రాలు సైగాన్ పతనానికి గుర్తులుగా నిలుస్తాయి.

### సోషలిస్టు వియత్నాం

కమ్యూనిస్టుల నేతృత్వంలో వియత్నాం మళ్ళీ ఏకం అయిన సంఘటనను ప్రత్యక్షంగా చూసేందుకు అప్పటికి హెూచిమిన్ జీవించిలేరు. ఆయనకు ప్రజలమీద అపారమైన విశ్వాసం ఉండేది. ”అది ఎంత కష్టతరమైనా, ఎన్ని అవాంతరాలను ఎదుర్కోవలసి వచ్చినా, మా ప్రజలు తప్పకుండా గెలుస్తారు.

# ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహణ

## -జోయ్ అలుక్కాస్ ఖమ్మం

## బ్రాంచ్ ఆధ్వర్యంలో రక్తదానం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లాలో జోయా అలుక్కాస్ ఖమ్మం బ్రాంచ్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఉదయం 11:00 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కలావతిబాయి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా




ఆమె మాట్లాడుతూరక్తదానం ఒక పుణ్య కార్యం. ఒక్కొక్కరికి ఇచ్చే రక్తం జీవితం ప్రసాదించే వరం వంటిది. రక్తదానం చేయడం ద్వారా ప్రమాదాలు శస్త్రచికిత్సలు ప్రసవ సమయంలో అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న రోగులకు ప్రాణదాతలుగా మారవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం ప్రతి ఆరోగ్యవంతుడు నియమితంగా రక్తదానం చేయడం ద్వారా సమాజానికి విశేష సేవ చేయగలుగుతారు. రక్తదానం వల్ల రక్తంలోని కొత్త కణాలు ఉత్పత్తి కావడంతో ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులుడీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ రామరావు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సృజనా డాక్టర్ శర్మిల సిబ్బంది రామకృష్ణ ఎండి మహ్మూద్ అలీ జాయ్ అలుక్కాస్ ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ అనుప్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనేక మంది స్వచ్ఛంద రక్తదాతలు ముందుకు వచ్చి తమ మానవతా బాధ్యతను చాటుకున్నారు. జోయ్ అలుక్కాస్ ఖమ్మం బ్రాంచ్ ఈ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించి రక్తదాన అవగాహనను సమాజంలో విస్తృతంగా పెంచడానికి తోడ్పడినందుకు అభినందనలు అందుకున్నారు.



# జనగామ జిల్లా కోర్టులో జాతీయ లోకదాలత్...

## సివిల్ కేసులు 82... మోటార్ యాక్సిడెంట్ కేసులు నాలుగు...

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**






జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ, జనగాం (కోర్టులో)శనివారం రోజున జిల్లా న్యాయ సేవధికారి సంస్థ చైర్పర్సన్ ,ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి బి. ప్రతిమ గారి ఆధ్వర్యంలో జనగాం జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరిగినది. ఉదయం 10 గంటల 30 నిమిషాలకు... జాతీయ లోకదాలత్ ప్రారంభ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి బి. ప్రతిమ న్యాయవాదులకు, బ్యాంక్ మేనేజర్లకు, ఇన్సూరెన్స్ కంపెనీ వారికి, వచ్చిన కక్ష దారులు అందర్నీ ఉద్దేశిస్తూ మాట్లాడుతూ... ఈ జాతీయ లోక్ అదాలత్ ను అందరూ సద్వినియోగం చేసుకోండి... ఎక్కువ మొత్తంలో కేసులు పరిష్కారము చేసుకోండి అని అన్నారు... మొట్టమొదటి కేసుగా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి బి ప్రతిమ గారి చేతులతో... బిఎస్ఎన్ఎల్ కేసులో కక్ష దారులకు అవార్డు అందజేయడం జరిగినది. మరియొక మోటార్ యాక్సిడెంట్ ఎంఈఓపి కేసులో కక్ష దారులకు 15 లక్షల అవార్డు అందజేయడం జరిగినది.

ఈ లోకదాలతో..

6 లోక్ అదాలత్ బెంచ్ లను వేయడం జరిగినది.

1) మొదటి బెంచ్ ప్రధాని న్యాయమూర్తి శ్రీమతి ప్రతిమ, మెంబర్ గా కే చంద్రశేఖర్ అడ్వకేట్.

2) రెండవ బెంచ్ జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ సి విక్రమ్, మెంబర్ సిహెచ్ కిరణ్ కుమార్ అడ్వకేట్,

3) మూడవ బెంచ్ శ్రీమతి ఈ సుచరిత సీనియర్ సివిల్ జడ్జ్, మెంబర్ గా ఎన్ సంధ్యారాణి అడ్వకేట్,

4) నాలుగవ పెంచ్ కుమారి జి శశి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, మెంబర్ గా ఎం స్వప్న అడ్వకేట్,

5) ఐదవ బెంచ్ కుమారి కే సందీప ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, మెంబర్ జి. రేఖ అడ్వకేట్,

6) ఆరవ బెంచ్ డి. వెంకట్రాం నరసయ్య స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్.

మధ్యాహ్నం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ గారి ఆదేశానుసారం జాతీయ లోక్ అదాలత్ కి వచ్చిన కక్ష దారులు అందరికీ మధ్యాహ్నం ఉచిత భోజనం వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్ పాల్గొన్నారు.

సివిల్ ,క్రిమినల్, మోటార్ ఆక్సిడెంట్ ,ఎలక్ట్రిసిటీ, ట్రాఫిక్, ఫ్యామిలీ కేసులు మొదలగు అన్ని రకాల కేసులను పరిష్కరించడం జరిగినది. మొత్తం సివిల్ కేసు లు 82 మోటార్ యాక్సిడెంట్ కేసులు 4 రూపాయలు 30,00,000/- క్రిమినల్ కేసులు 5160 ప్రీ లిటిగేషన్ కేసు లు 450 , మొత్తం కేసులో పరిష్కరించబడినవి 5696 కేసులు మొత్తము అమౌంట్ 1,03,17,307/- రూపాయలు... ఈ కార్యక్రమం అనంతరము సాయంత్రం ఐదు గంటలకు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి బి. ప్రతిమ, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్. పరిష్కరించుకున్న కక్ష దారులు అందరికీ, పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# ఆట



# మార్క్‌రమ్, బవుమా వల్లే ఓటమి

## ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్

ఎయిడెన్ మార్క్‌రమ్, టెంబా బవుమా అసాధారణ బ్యాటింగ్‌తోనే తాము ఓటమిపాలయ్యామని ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అన్నాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025లో భాగంగా సౌతాఫ్రికాతో శనివారం ముగిసిన ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ గెలుపుతో సౌతాఫ్రికా 27 ఏళ్ల కలను సాకారం చేసుకుంది. ఎన్నో ఏళ్లుగా ఊరిస్తున్న ఐసీసీ టైటిల్‌ను అందుకుంది. తమపై పడిన చోకర్స్ ముద్రను ఈ విజయంతో చెరిపేసుకుంది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన ప్యాట్ కమిన్స్.. సౌతాఫ్రికా జట్టుపై ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ విజయానికి వారు పూర్తి అర్హులని కితాబిచ్చాడు. కొన్ని విషయాల్లో తమ జట్టు విఫలమైందని, మార్క్‌రమ్, బవుమా తమకు అవకాశం ఇవ్వలేదని చెప్పాడు. 'పరిస్థితులు త్వరగా మారుతాయి. కానీ దురదృష్టవశాత్తు ఈ మ్యాచ్‌లో చాలా వేగంగా పరిస్థితి మా చేయి ధాటిపోయింది. మేం కొన్ని విషయాల్లో మెరుగ్గా రాణించలేదు. మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యం తర్వాత ప్రత్యర్థిని త్వరగా ఔట్ చేయలేకపోయాం. నాలుగో ఇన్నింగ్స్‌లో సౌతాఫ్రికా మాకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. మా టాప్-7లో కొన్ని సమస్యలు ఉన్నాయి. గత రెండేళ్లుగా మా ఆటగాళ్లు అద్భుత ప్రదర్శన కనబర్చారు. తొలి రెండు రోజులు మా బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. మేం ప్రతీది ప్రయత్నించాం. నాథన్ లయన్ బాగానే బౌలింగ్ చేశాడు. కానీ అతనికి వికెట్ దక్కలేదు. మార్క్‌రమ్, బవుమా మాకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. సౌతాఫ్రికా జట్టు తమ సత్తా ఏంటో చాటి చెప్పింది. ఈ విజయానికి వారు పూర్తి అర్హులు. ఈ మ్యాచ్ అసాంతం వారు పట్టు వదల్లేదు. టెస్ట్ క్రికెట్ అంటే నాకు చాలా ఇష్టం. ఫైనల్‌కు చేరడమే గొప్ప ఘనత. రెండేళ్ల పాటు సాగిన టోర్నీని షూటౌట్ తరహాలో ఒక్క మ్యాచ్‌తోనే ఫలితం తేల్చడం అద్భుతం. ఫలితం మాకు అనుకూలంగా లేదు. కానీ ఇదో గొప్ప వారం.'అని ప్యాట్ కమిన్స్ చెప్పుకొచ్చాడు.

# డబ్ల్యూటీసీ విజేతగా సౌతాఫ్రికా..

## 27 ఏళ్ల కల సాకారం

## 5 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై గెలుపు

## మార్క్రామ్ కీలక ఇన్నింగ్స్

అక్షిత ప్రతినిధి :

దక్షిణాఫ్రికా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుంది. శనివారం సౌతాఫ్రికా జట్టు డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాను 5 వికెట్ల తేడాతో ఓడించింది. దక్షిణాఫ్రికా జట్టు క్రికెట్ ఏ ఫార్మాట్‌లోనైనా మొదటిసారి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. ఇది మాత్రమే కాదు, సౌతాఫ్రికా జట్టు 27 సంవత్సరాల తర్వాత ఐసీసీ టోర్నమెంట్‌ను గెలుచుకుంది. అంతకుముందు సౌతాఫ్రికా జట్టు 1998లో ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది.లండన్‌లోని లార్డ్స్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో నాలుగో రోజు భోజన విరామానికి ముందే దక్షిణాఫ్రికా 5 వికెట్లకు 282 పరుగుల లక్ష్యాన్ని చేరుకుంది. ఐడెన్ మార్క్రామ్ 136 పరుగులు చేయగా, టెంబా బావుమా 66 పరుగుల ఇన్నింగ్స్ ఆడారు. రెండో ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా 218 పరుగులు చేసి దక్షిణాఫ్రికాకు 282 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. తొలి ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా 212 పరుగులు చేయగా, దక్షిణాఫ్రికా 138 పరుగులు చేసింది. ఇక్కడ కంగారూ జట్టు 74 పరుగుల ఆధిక్యాన్ని పొందింది. లార్డ్స్‌లో జరిగిన నాల్గవ ఇన్నింగ్స్‌లో, మొత్తం 200o పరుగుల లక్ష్యాన్ని 4 సార్లు మాత్రమే ఛేదించినట్లు రికార్డులు చెబుతున్నాయి. దీని కారణంగా దక్షిణాఫ్రికాకు విజయం కొంచెం కష్టంగా అనిపించింది. సమస్య ఏమిటంటే, దక్షిణాఫ్రికా దీనికి ముందు 5 సార్లు మాత్రమే టెస్టుల్లో మొత్తం 250o పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. అది కూడా, చివరిసారిగా 2008 సంవత్సరంలో అలా చేసింది. కానీ, ఐడెన్ మార్క్రామ్, టెంబా బావుమా బ్యాటింగ్ చేసిన విధానం తర్వాత, దక్షిణాఫ్రికాకు ఎటువంటి ప్రతికూలతలు ఎదురుకాలేదు. దీంతో విజయానికి మార్గం సులభం అయింది. ఫలితంగా దక్షిణాఫ్రికా చరిత్ర సృష్టించింది. 282 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో దక్షిణాఫ్రికా మూడో రోజునే 2 వికెట్లకు 213 పరుగులు చేసింది. దీనిలో టెంబా బావుమా, ఐడెన్ మార్క్రామ్ మధ్య మూడో వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించింది. అయితే, నాల్గవ రోజు ఆట ప్రారంభమైనప్పుడు ఆ భాగస్వామ్యంలో గణనీయమైన పెరుగుదల కనిపించలేదు. మూడవ రోజు 65 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన టెంబా బావుమా, నాల్గవ రోజు తన స్కోరుకు మరో పరుగు మాత్రమే జోడించగలిగాడు. పాట్ కమ్మిన్స్ అతన్ని పెవిలియన్ చేర్చాడు. మూడవ వికెట్‌కు బావుమా, మార్క్రామ్ మధ్య మొత్తం 147 పరుగుల భాగస్వామ్యం నెలకొంది. టెంబా బావుమా, ఐడెన్ మార్క్రామ్‌ల భాగస్వామ్యానికి బ్రేకులు పడొచ్చు. కానీ, బ్రేక్ అవ్వడానికి ముందే, వారిద్దరూ తమ పనిని పూర్తి చేశారు. తమ జట్టును విజయ ఢంకా మోగించి %ఔజ% టైటిల్‌ను కైవసం చేసుకునే స్థాయికి తీసుకువచ్చారు. మంచి విషయం ఏమిటంటే, బావుమా ఔట్ అయిన తర్వాత, మార్క్రామ్ ఒక చివరలో నిలిచి జట్టును విజయానికి దగ్గరగా తీసుకెళ్లాడు. అయితే, మార్క్రామ్ అద్భుతమైన ఇన్నింగ్స్ విజయానికి 6 పరుగుల ముందు ముగిసింది. మార్క్రామ్ 136 పరుగులు చేశాడు. ఇది ఎప్పటికీ గుర్తుండిపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.




సంక్షిప్త స్కోర్లు:
ఆసీస్ తొలి ఇన్నింగ్స్: 212 ఆలౌట్
సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్: 138 ఆలౌట్
ఆసీస్ రెండో ఇన్నింగ్స్: 207 ఆలౌట్
సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్: 83.4 ఓవర్లలో 282/5
రెండు జట్ల ప్లేయింగ్-11
దక్షిణాఫ్రికా: టెంబా బావుమా (కెప్టెన్), ర్యాన్ రికెల్టన్, ఐడెన్ మార్క్రామ్, వియాన్ ముల్డర్, ట్రిస్టన్ స్టబ్స్, డేవిడ్ బెడింగ్‌హామ్, కైల్ వేరియన్ (వికెట్ కీపర్), మార్కో జాన్సెన్, కేశవ్ మహరాజ్, కగిసో రబడ, లుంగి ఎన్‌గిడి.
ఆస్ట్రేలియా: పాట్ కమిన్స్ (కెప్టెన్), ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబుస్చాగ్నే, కామెరాన్ గ్రీన్, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, బ్యూ వెబ్‌స్టర్, అలెక్స్ కారీ (వికెట్ కీపర్), మిచెల్ స్టార్క్, నాథన్ లియాన్, జోష్ హాజిల్‌వుడ్.



# కార్లు కొంటలేరు..

## డీలర్ల వద్ద పేరుకుపోయిన రూ.52 వేల కోట్ల ఇన్వెంటరీస్!

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

దేశవ్యాప్తంగా ఆటోమొబైల్ షోరూంలు వెలవెలబోతున్నాయి. వ్యాపారాన్ని భారీగా విస్తరించాలనే ఉద్దేశంతో గల్లికోక షోరూంలను నెలకొల్పిన ఆటోమొబైల్ సంస్థలు ప్రస్తుతం ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. ఒకవైపు నిర్వహణ ఖర్చులు అధికమవగా..మరోవైపు అమ్మకాలు పడిపోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి సంస్థలు. దేశవ్యాప్తంగా ఉన్న కారు డీలర్ల వద్ద రూ.51-52 వేల కోట్ల విలువైన కార్ల ఇన్వెంటరీ పేరుకుపోయింది. రిటైల్‌గా డిమాండ్ పడిపోవడం, మరోవైపు ధరలు ఇబ్బడిముబ్బడిగా పెంచేయడంతో కొనేవారు కరువయ్యారు. రోజుకొక కొత్త మాడల్‌ను మార్కెట్లోకి విడుదల చేస్తున్న ఆటోమొబైల్ దిగ్గజాలు..పాతవాటిని పట్టించుకోవడం లేదు.దీనికోసం డీలర్ల ఎగబడి బుకింగ్ చేసుకొని కొనుగోలుదారులు ఆకట్టుకోవాలని అన్ని విధాలుగా ప్రయత్నిస్తుంటే వారికి మాత్రం నిరాశే ఎదురవుతున్నది.

అమ్మకాలను పెంచుకోవడానికి ఆటోమొబైల్ సంస్థలు ఇబ్బడిముబ్బడిగా ఉత్పత్తి చేసి మార్కెట్లోకి విడుదల చేయడం కూడా నిల్వలు పెరగడానికి ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. సంఖ్యాపరంగా చూస్తే స్వల్పంగా తగ్గినప్పటికీ విలువ పరంగా చూస్తే మాత్రం రికార్డు స్థాయికి చేరుకున్నది. దీంతో డీలర్ల ఆందోళన ఆకాశానికి చేరుకున్నది. గతేడాది దీపావళి సమయంలో ఇన్వెంటరీ స్టాక్ 40 నుంచి 45 రోజులు ఉండగా, గత నెలలో ఇది 34-38 రోజులకు తగ్గినప్పటికీ విలువ పరంగా చూస్తే మాత్రం భారీగా పెరిగింది.

### ధరల పెరుగుదలే కారణం

ఆటోమొబైల్ సంస్థలు ఇబ్బడిముబ్బడిగా ధరలు పెంచడంతో కొనుగోళ్లు చేయడానికి కస్టమర్లు జంకుతున్నారు. గడిచిన ఏడాదికాలంలో వాహన ధరలు సుమారుగా 10 శాతం వరకు అధికమయ్యాయి. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు డాలర్-రుపీ ఎక్స్ఛేంజ్ రేట్ల కారణంగా చూపించి ధరలు పెంచాల్సి వస్తున్నదని సంస్థలు చెబుతున్నాయి. కానీ, ఈ నిర్ణయంతో సామాన్యుడిని కారును దూరం చేస్తున్నాయి. ఆటోమొబైల్ డీలర్ల అసోసియేషన్ సమాఖ్య(ఫాడా) ఇన్వెంటరీ స్థాయి గరిష్ఠ స్థాయికి చేరుకోవడం ఆందోళన కలిగిస్తున్నదని, ప్రస్తుతం ఇది 52-53 రోజుల స్థాయిలో ఉన్నదని, దీంతో డీలర్ల నిర్వహణ ఖర్చులు అధికమై తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొంది.

### రిటైల్ అమ్మకాల దెబ్బ

దేశవ్యాప్తంగా రిటైల్ వాహన అమ్మకాలు అంతకంతకు పడిపోతున్నాయి. గతేడాదితో పోలిస్తే స్వల్పంగా పెరిగినప్పటికీ, గడిచిన ఎనిమిది నెలల్లో ఇదే కనిష్ఠ స్థాయి కావడం విశేషం. హోల్‌సేల్ అమ్మకాలతో పోలిస్తే రిటైల్ సేల్స్ తగ్గాయని ఫాడా వెల్లడించింది. గత నెలలో 3,02,214 కార్లు అమ్ముడయ్యాయి. అంతక్రితం ఏడాది ఇదే నెలలో అమ్ముడైన దాంతో పోలిస్తే 3.14 శాతం తగ్గాయి. పెరుకుపోతున్న కార్ల నిల్వలపై డీలర్లు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కానీ, మారుతి, హ్యుందాయ్ ఉన్నతాధికారులు మాత్రం ఇన్వెంటరీలు ఆరోగ్యకరమైన స్థాయిలో ఉన్నాయని వ్యాఖ్యానిస్తున్నారు. మారుతి ఇన్వెంటరీ 35 రోజుల స్థాయిలో ఉన్నదని కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

### కొన్ని మాడళ్లకు డిమాండ్

కొన్ని మాడళ్లను కొనుగోలు చేసేవారు కరువయ్యారు. కానీ, మరికొన్ని మాడళ్లకు మాత్రం డిమాండ్ అధికంగా ఉన్నది. వీటికోసం రెండు నుంచి మూడు నెలల వరకు వేచివుండే కస్టమర్లు ఉన్నారు. మారుతికి చెందిన ఎస్‌యూవీ బ్రెజ్జా, ఎర్టిగా, మహీంద్రా థార్, థార్ రోక్స్, స్కార్పియో-ఎన్ కోసం వేచిచూస్తున్నారు. మరోవైపు, ఇటీవలకాలంలో బ్యాంకులు కీలక వడ్డీరేట్లను తగ్గిస్తుండటం, ఆదాయ పన్ను ప్రయోజనాలతో భవిష్యత్తులో వాహనాలకు డిమాండ్ అధికంగా ఉంటుందని పలువురు ఆటోమొబై దిగ్గజ నిపుణులు అంచనావేస్తున్నారు.తక్కువ ఆదాయం కలిగిన వారికి కేంద్రం శుభవార్తను అందించడం, వరుసగా బ్యాంకులు వాహన రుణాలపై వడ్డీరేట్లను తగ్గిస్తుండటంతో ఈ ఏడాది రెండో అర్థభాగం నాటికి డిమాండ్ అధికంగా ఉండే అవకాశాలున్నాయి. %-% కపిల్ సింగ్, నోమురా గ్లోబల్ మార్కెట్ రీసర్చ్ హెడ్




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం.. బీమా సంస్థలచెల్లింపులు రూ.2,400 కోట్లు?

అహ్మదాబాద్, అక్షిత ప్రతినిధి :

దేశ చరిత్రలోనే అత్యంత భయానక విమాన ప్రమాదాల్లో ఒకటిగా నిలిచిన గుజరాత్ ఎయిర్ ఇండియా ఫ్లైట్ యాక్సిడెంట్‌లో బీమా క్లెయిముల చెల్లింపులు రూ.2,400 కోట్లదాకా ఉండొచ్చని ఇండస్ట్రీ నిపుణులు అంచనా వేస్తున్నారు. గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌కు 242 మందితో బయలుదేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలిన సంగతి విదితమే. ఇప్పుదున్న సమాచారం మేరకు మొత్తంగా 265 మంది చనిపోయారు. అలాగే భారీగా ఆస్తి నష్టం కూడా వాటిల్లింది. ఈ నేపథ్యంలో ఇన్సూరెన్స్ కంపెనీలపై పెను భారమే పడుతున్నది.
టాటా ఏఐజీతోపాటు మరికొన్ని..
కుప్పకూలిన బోయింగ్ 787-8 విమానం విలువ రూ.18వేల కోట్లకుపైగానే ఉన్నది. ఈ ఫ్లైట్‌లోని వారందరికీ టాటా ఏఐజీ, మరికొన్ని సంస్థలు ఇన్సూరెన్స్ అందిస్తున్నాయి. ఏఐజీ వాటా గరిష్ఠంగా 45 శాతం. మిగతా ఇన్సూరర్లలో న్యూ ఇండియా, ఓరియంటల్ ఇన్సూరెన్స్, ఐసీఐసీఐ లాంబార్డ్, యునైటెడ్, నేషనల్ ఉన్నాయి.
ఆదుకుంటున్న రీఇన్సూరెన్స్
క్లెయిముల భారం నుంచి ఇన్సూరెన్స్ కంపెనీలను రీఇన్సూరెన్స్ సంస్థలే ఆదుకుంటున్నాయిప్పుడు. 242 మంది విమాన ప్రయాణీకులకు బీమా భరోసా కోసం ఆయా ఇన్సూరెన్స్ కంపెనీలు రీఇన్సూరెన్స్ చేశాయి. లండన్ మార్కెట్‌లోని ఏవోఎన్, విల్లీస్ ఇన్సూరెన్స్ సంస్థలకు రీఇన్సూరెన్స్ కోసం ఇన్సూరెన్స్ సంస్థలు సొమ్ము చెల్లించాయి. దీంతో ప్రాణ, ఆస్తి నష్టాలకు, థర్డ్ పార్టీలకు క్లెయిముల బాధ్యత ఏవోఎన్, విల్లీస్‌లదే అవుతున్నది. కాగా, ఈ ప్రమాదం నేపథ్యంలో మృతులకు ఒక్కొక్కరికీ రూ.1.8 కోట్లు రావచ్చని చెప్తున్నారు. బాధిత కుటుంబాలకు తక్షణ సాయం కింద రూ.18 లక్షలు రావ చ్చు. విమాన ప్రమాదంలో బీమా సాయం అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. వీఐపీలు, ఆయా దేశస్తులు, తలసరి ఆదాయం, హోదా, జీతాలు ప్రభావితం చేస్తాయి.

# అంతర్జాతీయ యోగాను విజయవంతం చేయాలి











## యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న రఘురామ

**భీమవరం, అక్షిత ప్రతినిధి :**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల పాటు యోగాంధ్ర పేరుతో మాసోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ప్రతీ జిల్లాలో ప్రజలు రోజూ యోగాసనాలు వేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తున్న యోగాంధ్రలో రాజకీయ నాయకులు, అధికారులు, పోలీసులు కూడా పాల్గొని యోగాసనాలు చేస్తున్నారు. శనివారం పశ్చిమగోదావరి జిల్లాలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో డిప్యూటీ- స్పీకర్ రఘురామకృష్ణంరాజు పాల్గొన్నారు. జిల్లాలోని కాళ్ల మండలం పెదఆమిరంలో యోగాంధ్ర 2025 కార్యక్రమం నిర్వహించారు. యోగా కార్యక్రమంలో డిప్యూటీ- స్పీకర్ పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా రఘురామ మాట్లడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే యోగాంధ్ర కార్యక్రమం ఏపీ రాష్ట్రంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద ఎత్తున నెలరోజుల పాటు యోగా శిక్షణ నిర్వహిస్తున్నారన్నారు.

ఈనెల 21న వైజాగ్ సముద్రం ఒడ్డున ప్రపంచ స్థాయిలోనే నిలిచిపోయేలాగా ప్రణాళిక చేస్తున్నారని తెలిపారు. రెండు కోట్ల మంది యోగాకు రిజిస్టర్ అవుతారు అనుకుంటే, రెండు కోట్ల 20 లక్షల మంది రిజిస్టర్ అయ్యారన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో 8,50,000 మంది యోగా రిజిస్టర్ చేసుకున్నారని చెప్పారు. భారతదేశంలోనే యోగా అంటే ఆంధ్రప్రదేశ్ గుర్తొచ్చేలాగా యోగాంధ్ర 2025ని విజయవంతం చేయాలని డిప్యూటీ- స్పీకర్ రఘురామకృష్ణంరాజు పిలుపునిచ్చారు. ఈ యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగరాణి, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొని యోగాసనాలు వేశారు. ఇదిలావుంటే ఈనెల జూన్ 21న విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ యోగా డేలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. విశాఖలో జరిగే యోగా దినోత్సవ వివరాలను ఇప్పటికే కేంద్ర ఆయూష్ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ వెల్లడించారు. 45 నిమిషాల పాటు యోగా కార్యక్రమం ఉంటుందని.. ప్రధాని మోదీ ప్రసంగం తర్వాత కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు. యోగా కార్యక్రమ ఏర్పాట్లను స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. అంతేకాకుండా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో జరిగే యోగా కార్యక్రమాలు లైవ్ ప్రసారం జరుగుతుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com




# మలయాళ దర్శకుడితో సూపర్‌హీరో సినిమా?

'పుష్ప' సిరీస్ చిత్రాలతో దేశవ్యాప్తంగా తిరుగులేని పాపులారిటీ సంపాదించుకున్నారు అల్లు అర్జున్. దాంతో ఆయన తాజా సినిమాతో పాటు భవిష్యత్ ప్రాజెక్ట్‌లపై కూడా అభిమానుల్లో ఆసక్తి పెరిగిపోతున్నది. ప్రస్తుతం బన్నీ..అట్లీ దర్శకత్వంలో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. త్వరలో షూటింగ్ ప్రారంభంకానుంది. ఈ సినిమా తర్వాత బన్నీ చేయబోయే ప్రాజెక్ట్‌పై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అట్లీ మూవీ తర్వాత 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో బన్నీ సినిమా చేయబోతున్నాడని, దిల్‌రాజు నిర్మాత అని ఇప్పటికే వార్తలొచ్చాయి. తాజాగా బన్నీ నెక్ట్స్ ప్రాజెక్ట్ గురించి ఆసక్తికరమైన వార్త జాతీయ మీడియాలో ప్రచారంలోకి వచ్చింది.మలయాళ దర్శకుడు బాసిల్ జోసెఫ్ దర్శకత్వంలో అల్లు అర్జున్ ఓ సూపర్‌హీరో మూవీ చేయబోతున్నాడని ఆ వార్తల సారాంశం. మలయాళ సూపర్‌హీరో చిత్రం 'మిన్నాల్ మురళీ'తో బాసిల్ జోసెఫ్ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఆయన చెప్పిన కథ బన్నీకి బాగా నచ్చిందని, సూత్రప్రాయంగా సినిమాకు అంగీకరించారని వార్తలు వినిపిస్తున్నాయి. ఆధునిక హంగులతో తెరకెక్కించనున్న శక్తిమాన్ కథాంశమిదని టాక్. ఓ ఇంటర్నేషనల్ స్టూడియోతో కలిసి గీతా ఆర్ట్స్ సంస్థ ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నదని చెబుతున్నారు. ఈ వార్తలో నిజమెంతో తెలియాలంటే మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే.




# 'బద్మాషులు' గుర్తింపునిచ్చింది

'బద్మాషులు' చిత్రం ద్వారా హీరోగా పరిచయం కావడం సంతోషాన్నిచ్చిందని, ఈ సినిమాను ప్రతి ఒక్కరూ మెచ్చుకుంటున్నారని చెప్పారు చిత్ర హీరో చింతల మహేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మా స్వస్థలం నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి. మాది మధ్యతరగతి కుటుంబం. మిర్యాలగూడలో ఓ మెకానిక్ షేడ్‌లో పనిచేస్తూ ఇంటర్ వరకు చదివాను. సినిమా అవకాశాలను అన్వేషిస్తూ 2013లో హైదరాబాద్‌కు చేరుకున్నా' అని తెలిపారు.సత్యం, యాబి ఫిల్మ్ ఇనిస్టిట్యూట్స్‌లో నటనలో శిక్షణ తీసుకున్నానని, థియేటర్ ఆర్ట్స్ కూడా చేశానని, రాత్రిళ్లు క్యాబ్‌డ్రైవర్‌గా పనిచేస్తున్న టైంలో దర్శకుడు తరుణ్‌భాస్కర్‌తో అనుకోకుండా ఏర్పడిన పరిచయం ఇండస్ట్రీలో అవకాశాన్ని తెచ్చిపెట్టిందన్నారు. "ఈ నగరానికి ఏమైంది' చిత్రం మొదలుకొని తాను దర్శకత్వం వహించిన ప్రతీ చిత్రంలో తరుణ్‌భాస్కర్ అవకాశమిచ్చారు. నెట్‌ఫ్లిక్స్‌లో వచ్చిన 'పిట్టకథలు' సిరీస్ నాకు పేరు తెచ్చింది. ఆ తర్వాత భామ కలాపం, సత్తిగాని రెండెకరాలు, గాడ్స్ ఆఫ్ ధర్మపురి, స్కైలాబ్, కీడాకోలా, మాయాబజార్, శివరపల్లి వంటి 30కిపైగా వెబ్‌సిరీస్, సినిమాల్లో నటించా. మరో 15 చిత్రాలు రిలీజ్‌కు సిద్ధంగా ఉన్నాయి' అని చింతల మహేష్ తెలిపారు.



# అమీర్ సినిమా వద్దనుకున్నా!

90వ దశకంలో యువతరం కలల రాణిగా భాసిల్లింది కాజోల్. అనేక బ్లాక్‌బస్టర్ చిత్రాలు ఆమె ఖాతాలో ఉన్నాయి. ఈ సీనియర్ నటి తాజాగా 'మా' సినిమాతో ప్రేక్షకుల ముందుకురాబోతున్నది. మైథలాజికల్ హరర్ డ్రామాగా తెరకెక్కించారు. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో కాజోల్ ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. తాను తిరస్కరించిన కొన్ని చిత్రాలు బ్లాస్‌బస్టర్ హిట్స్‌గా నిలిచాయని, అయినా తాను పెద్దగా బాధపడలేదని చెప్పింది. ఈ సందర్భంగా అమీర్‌ఖాన్ క్లాసిక్ చిత్రం '3ఇడియట్స్' గురించి మాట్లాడింది.'ఈ సినిమాలో తొలుత నాయికగా నన్నే అడిగారు. ఎందుకో తెలియదు కానీ వద్దనుకున్నా. ఆ సినిమా ఏ స్థాయిలో విజయం సాధించిందో అందరికి తెలిసిందే. '3 ఇడియట్స్' రిలీజ్ తర్వాత నా సన్నిహితులు నా నిర్ణయం తప్పని పదేపదే గుర్తు చేసేవారు. సినిమా వదులుకున్నందుకు నేనేమి బాధపడలేదు. చక్కటి ప్రతిభగల నటినే ఆ పాత్ర వరించింది. కొన్ని సినిమాలు కొందరికే రాసిపెట్టుంటాయి' అని కాజోల్ వ్యాఖ్యానించింది. భారతీయ సినిమాలో తొలిసారి 300కోట్లు సాధించిన చిత్రంగా '3ఇడియట్స్' చరిత్ర సృష్టించింది.





# ఉత్కంఠభరితంగా వైల్డ్ బ్రీత్

కంటెంట్ ఓరియెంటెడ్‌గా రూపొందుతున్న సస్పెన్స్ థ్రిల్లర్ 'వైల్డ్ బ్రీత్'. హరినాథ్ పులి దర్శకుడు. పర్వతనేని రాంబాబు, డా.మురళీచంద్ గింజుపల్లి నిర్మాతలు. శుక్రవారం నిర్మాత పర్వతనేని రాంబాబు పుట్టిన రోజు సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ సినిమా పోస్టర్‌ని విడుదల చేశారు. నటుడు శివాజీరాజా ఈ పోస్టర్‌ని లాంచ్ చేసి చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందించారు. 'వైల్డ్ బ్రీత్' ఉత్కంఠకు గురిచేసే సస్పెన్స్ థ్రిల్లర్.షూటింగ్ తుది దశకు చేరుకుంది. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తాం.' అని దర్శకుడు హరినాథ్ పులి తెలిపారు. పర్వతనేని రాంబాబు మాట్లాడుతూ 'ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమాను దర్శకుడు హరినాథ్ పులి అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు' అని చెప్పారు. ఇంకా అతిథులుగా విచ్చేసిన కె.ప్రసన్నకుమార్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ కూడా మాట్లాడారు.



# మీకు ఆ బాధ అక్కర్లేదు

యూత్‌లో విపరీతమైన క్రేజ్ ఉన్న కథానాయికల్లో మలయాళ భామ మమితాబైజు ఒకరు. 2017లో మలయాళ సినిమా 'సర్వోపరి పాలకరన్' చిత్రంతో తెరంగేట్రం చేసి, ఓ డజను మలయాళ సినిమాల్లో నటించిన ఈ భామకు 'ప్రేమలు' సినిమా పెద్ద బ్రేక్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇటీవల ఫ్యాన్స్‌తో చిట్‌చాట్‌ని నిర్వహించింది మమితా. ఈ సందర్భంగా వాళ్లడిగిన ప్రశ్నలకు చలాకీగా సమాధానాలిచ్చింది. 'స్టార్‌లతో ఎందుకు నటించడం? నువ్వు పాటల్లో కనిపించి మాయమైతే మాకు నచ్చదు..' అని ఓ అభిమాని అడిగితే.. 'మీకు ఆ బాధ అక్కర్లేదు.అలాంటి పాత్రలు పొరపాటున కూడా చేయను.

# రామన్నపేట కోర్టులో 382 కేసులు పరిష్కారం

## - లోక్ అధాలత్ ను వినియోగించుకున్న కక్షిదారులు



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట కోర్టు పరిధిలో మొత్తం 382 కేసులకు పరిష్కారం లభించింది. శనివారం నాడు రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జ్ జి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష లు కలిసి కోర్టు హాల్ లో నేషనల్ లోక్ అధాలత్ ను నిర్వహించారు. రామన్నపేట జ్యుడిషియల్ సంబంధించి రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డగుడూరు స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 295, ప్రీ లిటికేషన్ కేసులు 02, ఎక్సైజ్ కేసులు 24, ఇతర కేసులు 85 కేసులు పరిష్కరించుకున్నారు. అనంతరం జడ్జీ మాట్లాడుతూ క్షణిక ఆవేశాలతో అప్పటి పరిస్థితులలో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేసుకోవడం బదులు రాజమార్గమే యాజమార్గంగా కోర్టు పరిధిలో నిర్వహించే లోక్ ఆధాలత్ వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవడానికి కక్షిదారులు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లు, వివిధ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పీడిత ప్రజల పోరాట చిహ్నం చేగువేరా



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

గుండెల్లో దాగి ఉన్న నిప్పుతో, కళ్ళల్లో ధైర్యపు జ్యోతితో, అణగారిన ప్రజల కోసం, పోరాడిన విప్లవ వీరుడు చేగువేరా అని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యులు మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మెట్టు శ్రవణ్ అన్నారు. చేగువేర జయంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రామన్నపేటలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం వారు మాట్లాడుతూ చేగువేరా మాటలు ఒక శక్తి చేతలు ఒక స్ఫూర్తి. ఆ పేరు ఒక నినాదం. అయన జీవితం ఒక పాఠం అని కొనియాడారు. అర్జెంటినా మార్క్సిస్ట్ విప్లవకారుడు, 1928లో జన్మించిన ఆయన యువ వయసులోనే లాటిన్ అమెరికా అంతా పర్యటించి, అక్కడి దారిద్యం అసమానతలను చూసి చలించిపోయాడని ఆ అనుభవాలే ఆయనలో విప్లవ భావాలను రగిలించాయని తన వైద్య విద్యను వదిలి, క్యూబాలో పెడల్ కాస్ట్రో నేతృత్వంలోని విప్లవంలో పాల్గొని 1959లో క్యూబాలో కమ్యూనిస్టు ప్రభుత్వం స్థాపనకు దారి తీసేలా చేగువేరా కృషి చేశారని చేగువేరా లాటిన్ అమెరికా, ఆఫ్రికాలోని ఇతర దేశాల్లో విప్లవాలను ప్రేరేపించి ప్రపంచవ్యాప్తంగా ఒక విప్లవ చిహ్నంగా మారాడని అతని జీవితం, ఆలోచనలు ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా అనేక మందిని ప్రేరేపిస్తూ అనేక దేశాలలో యువ నాయకులకు స్ఫూర్తిగా నిలిచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లల పెంటయ్య,సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వనం ఉపేందర్,బల్గూరి అంజయ్య, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, కల్లూరి నగేష్, వేముల సైదులు,గొరిగె సోములు,మునుకుంట్ల లెనిన్, రషీద్,పులి బిక్షం, శానగొండ వెంకటేశ్వర్లు, గంటేపాక శివకుమార్ డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శానగొండ రాము, గోగు లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు

# ఉగ్రమూకలకు ఎదురొడ్డి ప్రాణార్పణం

## మరణించిన ఆదిల్ షా భార్యకు ప్రభుత్వ ఉద్యోగం

**శ్రీనగర్, అక్షిత ప్రతినిధి**

జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో జరిగిన పహల్గాం ఉగ్రవాద దాడి ఉదంతంలో ఎదురొడ్డి నిలిచిన ధీరుడి ఆత్మకు శాంతి కలిగే సంఘటన ఇది. పహల్గాంలో ఉగ్రవాదుల చేతిలో చిక్కుకున్న పర్యాటకులను రక్షించే ప్రయత్నంలో స్థానికుడైన సయ్యద్ ఆదిల్ హుస్సేన్ షా మరణించిన సంగతి తెలిసిందే. అతని కుటుంబ సభ్యులను జమ్మూ కాశ్మీర్ లెఫ్టనెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఇవాళ కలుసుకున్నారు. దివంగత హుస్సేన్ షా భార్య గుల్నాజ్ అఖ్తర్‌కు ప్రభుత్వ ఉద్యోగమిస్తూ దానికి సంబంధించిన అపాయింట్‌మెంట్ లెటర్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు భారత సర్కారుకు ధన్యవాదాలు తెలిపారు. కాశ్మీర్ లోని ఒక పేద కుటుంబంలో జన్మించి, ఇంటర్ చదివిన ఆదిల్.. అమర్‌నాథ్ యాత్ర సమయంలో పహల్గాంకు వచ్చే పర్యాటకుల కోసం పోనీ గైడ్‌గా పనిచేసేవాడు. యాత్రికుల్ని గుర్రంపై తీసుకెళ్లి వాళ్లకి అక్కడి ప్రదేశాలు చూపిస్తూ, వాటి గురించి వివరించేవాడు. ప్రతీ రోజులానే ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో ఉగ్రమూక పర్యాటకులపై కాల్పులు జరుపుతోంది. దీంతో ఆదిల్ ఎంతో ధైర్య సాహసాలతో ఉగ్రవాదుల నుండి తుపాకీని లాక్కొని పర్యాటకుల్ని రక్షించడానికి తన వంతు ప్రయత్నం చేశాడు. దీంతో ఉగ్రమూక ఆదిల్‌ని గన్‌తో కాల్చి పొట్టన బెట్టుకున్నారు. కాగా, ఏప్రిల్ 22న పహల్గాంలో ఐదుగురు సభ్యుల ఉగ్రమూక, అక్కడి మైదానంలో విహరిస్తున్న పర్యాటకులపై కాల్పులు జరిపి 26 మందిని పొట్టనబెట్టు-కున్న సంగతి తెలిసిందే. ఈ మారణహోమానికి ఆదిల్ అహ్మద్ థోకర్ అనే వ్యక్తి కీలకంగా వ్యవహించినట్టు-గుర్తించారు. ఇతడు పాకిస్తాన్ లో శిక్షణ తర్వాత భారతదేశానికి తిరిగి వచ్చి ఇతర ఉగ్రవాదులతో సమన్వయం చేసుకుని, పర్యాటకులపై దాడికి పాల్పడ్డట్టు- సమాచారం. దీనికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి దాదాపు100 మంది ఉగ్రవాదుల్ని మట్టుపెట్టడం, తర్వాత ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించడం జరిగాయి.

# చిత్రకారుడు బోస్క చిన్న సైదులు ఆకస్మిక మృతి

## మృతదేహానికి నివాళ్ళర్పించిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్



**అక్షిత న్యూస్, వేములపల్లి:**

వేములపల్లి మండల కేంద్రానికి చెందిన శిల్ప ఆర్ట్స్ యజమాని ప్రముఖ చిత్రకారుడు బోస్క చిన్న సైదులు ఆకస్మికంగా మృతి చెందారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్టిస్ట్ ఉపాధ్యాయుడిగా సేవలు అందిస్తున్నచిన్న సైదులు చిత్రకారుడుగా తన కుంచెతో ఎన్నో సామాజిక సాంఘిక మానసిక రుగ్మతల ను రూపుమాపెందుకు ఎన్నో చిత్రాలను గీసి పలువురి ప్రశంసలు అందుకున్నాడు. సైదులు మరణ వార్త తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మృతదేహాన్ని సందర్శించి సైదులు మృతదేహానికి పూలమాల వేసినివాళ్ళర్పిం చారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి కాంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య,మాజీ సర్పంచ్ రేగటి రవీందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రావు ఎల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ గంజి శ్రీనివాస్, ఎస్సి సెల్ జిల్లా వైస్ చైర్మన్ పుట్టల శ్రీను కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు తంగేళ్ల సత్తిరెడ్డి, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు పుట్టల కొమ్ము వెంకన్న, మాజీ వార్డు సభ్యుడు, ఎన్ ఎస్ యు ఐ నాయకుడు బొంగర్ల గిరి, బొంగర్ల వినోద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమిరెడ్డి రాంరెడ్డి, దైద వెంకటేశ్వర్లు, పుట్టల గురువయ్య, మాతంగి చంటి, దైద గిరి పగడాల వెంకన్న, పుట్టల శ్రీనివాస్, బొంగర్ల సమాధానం, పుట్టల సుధాకర్, భూషణం వినయ్ జాన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తారల సందడి

## అట్టహాసంగా గద్దర్ అవార్డుల వేడుక

## తరలివచ్చిన తెలుగు తారా లోకం

## అల్లు అర్జున్, బాలకృష్ణలకు రేవంత్ అవార్డుల అందచేత



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి**

తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం హైటెక్స్‌లో ఘనంగా మొదలైంది. దాదాపు దశాబ్దం తరవాత మళ్లీ సినిమా పండగ జరగడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు- పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజు, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. సినీ ప్రముఖులు బాలకృష్ణ, అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, నాగ్ అశ్విన్, సుకుమార్, మణితర్నం, సుహాసిని తదితరులు సందడి చేశారు. పలువురు విజేతలకు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి అవార్డులు అందజేశారు. ఉత్తమ హీరో అవార్డును పుష్పకు గాను హీరో అల్లు అర్జున్‌కు సిఎం రేవంత్ రెడ్డి అందించారు. మెమెంటోతో పాటు నగదు పరుస్కారం అందచేశారు. అలాగే బాలకృష్ణకు ఎన్టీఆర్ మెమోరియల్ అవార్డును అందచేశారు. ఈ సదర్భంగా అవార్టును అందించినందుకు అల్లు అర్జున, బాలకృష్ణలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరంపర కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సినీ ,రాజకీయ ప్రముఖులు భారీగా తరలి వచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు. నేషనల్ అవార్డ్ విన్నార్ , 2024 పుష్ప 2కి బెస్ట్ యాక్టర్ గద్దర్ అవార్డ్ విన్నర్ అల్లు అర్జున్ కూడా అటెండ్ అయ్యారు. ఫంక్షన్ లోకి వస్తుండగా మీడియాతో అల్లు అర్జున్ పుష్ప స్టైల్ లో తగ్గేదేలే అంటూ సింబాలిక్ గా చూపించాడు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, జయప్రద, సింగర్ సునీత, మంగ్లీ.,దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్ తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కొద్ది సేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, హీరో అల్లు అర్జున్ హాగ్ చేసుకోవడం ఈ కార్యక్రమంలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తమన్ మ్యూజిక్ షో, స్పెషల్ డాన్స్‌లు ఆకట్టుకున్నాయి. దేశ వ్యాప్తంగా తగ్గేదేలే డైలాగ్ ఎంత ఫేమస్ ప్రత్యేక చెప్పాల్సిన పనిలేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ పక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది.2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు-లు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే.. సీఎం రేవంత్ రెడ్డి ఉత్తమ నటీనటులకు అవార్డులు ప్రదానం చేసారు.

# గద్దర్ సినీ అవార్డుల వేడుకలో ఆసక్తికర ఘటన

## సిఎం రేవంత్‌ను ఆలింగనం చేసుకున్న అల్లు అర్జున్

## తగ్గేదేలే అంటూ పుష్ప డైలాగ్..

గద్దర్ సినీ అవార్డుల ప్రదానోత్స వేడుకలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. ఈ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి, స్టార్ హీరో అల్లు అర్జున్ ఒకరినొకరు హగ్ చేసుకున్నారు. ఈ సీన్ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తరవాత బాలకృష్ణ కూడా అవార్డును





అందుకున్నారు. ఇద్దరూ సిఎం రేవంత్‌ను ఆలింగనం చేసుకున్నారు. కాగా, హైదరాబాద్‌లోని హైటె-క్స్ వేదికగా జరుగుతోన్న గద్దర్ సినీ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర సినిమాటోగ్రఫి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజ్, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు భారీగా తరలివచ్చారు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, హేమా మాలిని, సింగర్ సునీత, దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్, ఎస్‌జే సూర్య తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కాసేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం అందరికి కరచాలనం చేసుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగానే హీరో బాలకృష్ణ, అల్లు అర్జున్ సీఎం రేవంత్ రెడ్డిని ఆలింగనం చేసుకున్నారు. హీరో అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో అల్లు అర్జున్ పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేయగా.. బన్నీ జైలుకు కూడా వెళ్లారు. దీంతో అల్లు అర్జున్‌ను సీఎం రేవంత్ రెడ్డి కావాలనే టార్గెట్ చేశారని ఆరోపణలు వినిపించాయి. కానీ, ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో పుష్ప సినిమాకు గానూ అల్లు అర్జున్ బెస్ట్ యాక్టర్ అవార్డుకు ఎంపికయ్యాడు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి బన్నీని టార్గెట్ చేయలేదని.. తొక్కిసలాట ఘటనలో చట్టం తన పని తాను చేసుకోపోయిందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ సీఎం రేవంత్ రెడ్డి అల్లు అర్జున్‌ని టార్గెట్ చేసి ఉంటే గద్దర్ అవార్డుకు ఎలా ఎంపిక చేస్తారు..? ఎందుకు అల్లు అర్జున్‌తో ఇంత అప్యాయంగా ఉంటారు..? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి, అల్లు అర్జున్ అప్యాయంగా హగ్ చేసుకోవడంతో ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నాయన్న పుకార్లకు తెరపడింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. 2014 నుంచి 2024 వరకు మొత్తం 30 సినిమాలకు ప్రభుత్వం గద్దర్ అవార్డులు ప్రకటించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ పక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది. 2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు-లు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రదానం చేసింది.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

వికసిత్ భారత్' సంకల్పంతో బీజేపీ ప్రజాసేవలో ముందంజ




వార్త 2లో

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY



## తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 15 జూన్ 2025 పేజీలు : 8

# రైతుల మేలుకే రైతు నేస్తం



వార్త 2లో

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఆధునిక పంటల సాగు, పంటల యాజమాన్య పద్ధతులు, నూతన సాంకేతికత ద్వారా వ్యవసాయ సాగు, తదితర అంశాలపై వ్యవసా య శాస్త్రవేత్తలు రైతులకు ఎప్పటి కప్పుడు అందించే సూచనలు, సల హాలు ,రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు ,అభివృద్ధి కార్యక్రమాలపై రైతులకు తెలియజేసేందుకు గాను ఈనెల 16 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి "రైతు నేస్తం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరుకానున్న "రైతు నేస్తం" కార్యక్ర మాన్ని జిల్లాలోని రైతులందరూ వీక్షించి సద్వినియోగం చేసుకునే విధంగా రైతు వేదికలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికా రులను ఆదేశించారు. శనివారం ఆమె రైతు నేస్తం కార్యక్రమం ఏర్పాట్ల విషయమై వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.



## ఘనంగా దయానంద్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

వార్త 8లో



## ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించిన నిత్య గ్యాస్ట్రో అండ్ లివర్ క్లినిక్ నిర్వాహకులు..

వార్త 8లో

## సఫాయి యూనిఫాం ధరించి.. పారిశుద్ధ్య కార్మికుడిగా మారి చెత్త సేకరించిన బత్తుల



వార్త 8లో

# పద్మ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అత్యున్నత పురస్కారాలైన పద్మ పురస్కారాలకు అర్హులైన వారి నుండి ఆన్లైన్లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు



వార్త 2లో



## అమీన్ పూర్ రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన చేపట్టాలి...

వార్త 8లో

# పద్మ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అత్యున్నత పురస్కారాలైన పద్మ పురస్కారాలకు అర్హులైన వారి నుండి ఆన్లైన్లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషణ్ అవార్డులు భారతదేశంలో అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటని,ఈ అవార్డులను 1954 సంవత్సరంలో ప్రారంభించడం జరిగిందని, ఈ పురస్కారాలను ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటిస్తారని కలెక్టర్ తెలిపారు. కళలు, సాహిత్యం ,విద్య, క్రీడలు, వైద్యం, సామాజిక సేవ, సైన్స్, ఇంజనీరింగ్, పబ్లిక్ అఫైర్స్, సివిల్ సర్వీస్, వాణిజ్యం మరియు పరిశ్రమలు మొదలైన రంగాలలో విశిష్ట సేవలు అందించి విజయాలు సాధించిన వారికి ఈ అవార్డులు ఇస్తారని ఆమె తెలిపారు. జాతి, వృత్తి, లింగ బేధం లేకుండా అందరూ ఈ అవార్డులకు అర్హులని, 2026 సంవత్సరానికి ఇచ్చే ఈ పద్మ అవార్డుల కోసం నామినేషన్లు/ సిఫార్సులను రాష్ట్రపతి పురస్కార్ పోర్టల్ https://awards.gov.in ద్వారా స్వీకరించబడతాయని వెల్లడించారు. నామినేషన్లను జూలై 31, 2025 లోగా పైన పేర్కొన్న పోర్టల్లో అందుబాటులో ఉన్న ఫార్మాట్లో, గరిష్టంగా 800 పదాలకు మించకుండా వివరణాత్మక కథనం రూపంలో పంపించాలని తెలిపారు.అవార్డ్ కు ప్రతిపాదిస్తున్న వ్యక్తి యొక్క విశిష్టమైన మరియు అత్యుత్తమ సేవ/కృషిని స్పష్టంగా తెలియజేయాలని, ఆన్‌లైన్లో నామినేషన్లు పంపడానికి అవసరమైన సూచనలు https://awards.gov.in పోర్టల్లో అందుబాటులో ఉన్నాయని,అలాగే నియమ నిబంధనలు పద్మ అవార్డుల వెబ్‌సైట్: https://padmaawards.gov.in లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నామినేషన్ల ఖరారు సమయంలో ప్రతిపాదిత వ్యక్తులు జీవితకాలం పాటు చేసిన కృషికి అత్యంత ప్రశంసనీయులని నిర్ధారించే అంశాలు,సమాజానికి వారి సేవ మరియు సాధనలలోని గొప్పతనం పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పద్మ అవార్డు దేశంలో రెండవ అత్యున్నత పౌర పురస్కారం అయినందున రాష్ట్ర లేదా జాతీయ స్థాయిలో లేదా వారి సంబంధిత రంగంలో ఇప్పటికే ఏదైనా అవార్డు పొందిన వ్యక్తిని కూడా పరిగణనలోకి తీసుకోవడంజరుగుతుందని, సమాజంలోని బలహీన వర్గాలైన మహిళలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, దివ్యాంగులు మొదలైన వారిలో ప్రతిభావంతులను గుర్తించ డానికి ఇది ఒక మంచి అవకాశం అని పేర్కొన్నా రు. డాక్టర్లు శాస్త్రవేత్తలు మినహా ప్రభుత్వ ఉద్యోగులు , ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసేవారు పద్మ అవార్డులకు అర్హులు కారని తెలిపారు.జిల్లాలో పైన పేర్కొన్న రంగాలలో అత్యున్నత , విశిష్ట సేవలు అందించిన వారు జూలై 31 ,2025 లోగా రాష్ట్రపతి పురస్కార్ పోర్టల్ %ష్ట్రజూం://ఖుఝతీసం.స్త్రశీజ.ఱఅ% ద్వారా పద్మ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలని, ముఖ్యంగా మహిళలు ,షెడ్యూల్డ్ కులాలు, తెగలు, దివ్యాంగుల లో ప్రతిభావంతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# రైతుల మేలుకే రైతు నేస్తం

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి**

ఆధునిక పంటల సాగు, పంటల యాజమాన్య పద్ధతులు, నూతన సాంకేతికత ద్వారా వ్యవసాయ సాగు, తదితర అంశాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు ఎప్పటికప్పుడు అందించే సూచనలు, సలహాలు ,రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు ,అభివృద్ధి కార్యక్రమాలపై రైతులకు తెలియజేసేందుకు గాను ఈనెల 16 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి "రైతు నేస్తం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరుకానున్న "రైతు నేస్తం" కార్యక్రమాన్ని జిల్లాలోని రైతులందరూ వీక్షించి సద్వినియోగం చేసుకునే విధంగా రైతు వేదికలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికా రులను ఆదేశించారు. శనివారం ఆమె రైతు నేస్తం కార్యక్రమం ఏర్పాట్ల విషయమై వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.నల్గొండ జిల్లాలో 140 రైతు వేదికలు ఉండగా,ప్రస్తుతం 32 రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ విధానం అందుబాటులో ఉందని, ఈనెల 16 న మరో 62 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ విధానం ప్రారంభం కానుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి "రైతు నేస్తం" ద్వారా అందించే సూచనలు, సలహాలను రైతులందరూ విని సద్వినియోగం చేసుకునే విధంగా రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం తోపాటు ,అవసరమైన పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ను ఏర్పాటు చేయాలని, మధ్యాహ్నం 3 గంటల వరకు ఆయా రైతు వేదికల పరిధిలోని రైతులు కనీసం 250 మంది సిద్ధంగా ఉండేలా జిల్లా వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి రైతు వేదికను పండగ వాతావరణంలో మామిడి తోరణాలు , కొబ్బరి ఆకులు, పూలతో అలంకరించాలని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ఏ రైతు వేదిక లో ఉన్న రైతులతోనైనా ముఖాముఖి మాట్లాడే అవకాశం ఉన్నందున ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రతి రైతు వేదికలోతప్పనిసరిగా మండల స్థాయి అధికారి హాజరుకావాలని, జిల్లా వ్యవసాయ అధికారి, సంబంధిత మండల ప్రత్యేక అధికారులతో కలిసి ముందే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. తహసిల్దార్, ఎంపీడీవో, మండల వ్యవసాయ, మండల విద్యాధికారులు అందుబాటులో ఉండాలని చెప్పారు. అదనపు కలెక్టర్ లు,ఆర్డీవోలు, వారికి అందుబాటులో ఉన్న రైతు వేదిక లో "రైతు నేస్తం" కార్యక్రమానికి హాజరు కావాలని, తను ఒక రైతు వేదికలో హాజరవుతానని కలెక్టర్ తెలిపారు. "రైతు నేస్తం" కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు ఆహ్వానించాలని చెప్పారు. రైతులు 16 న నిర్వహించే "రైతు నేస్తం" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# వికసిత్ భారత్' సంకల్పంతో బీజేపీ ప్రజాసేవలో ముందంజ

**-దేశ అభివృద్ధిలో ప్రధాని మోదీ నాయకత్వం విశిష్టం**

**-ప్రతి వర్గానికి న్యాయం కేంద్ర పాలన లక్ష్యం**

**-భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

దేశ అభివృద్ధిలో బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న కీలక నిర్ణయాలు వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం వేగంగా ముందుకు సాగుతోందని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు తెలిపారు. శనివారం నాడు నెలకొండపల్లి మండలంలో నిర్వహించిన వికసిత్ భారత్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం కేంద్రం తీసుకున్న నిర్ణయాలు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్నాయని సేవే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తోందని వివరించారు. దేశానికి మరింత శక్తి చేకూర్చే విధంగా 'వికసిత్ భారత్' కోసం కేంద్రం తీసుకుంటున్న చర్యలు ప్రతిఫలిస్తున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా నున్నా రవికుమార్ మాట్లాడుతూ అంతరిక్ష రంగంలో భారత్ ఘనతలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నాయని ఒకే రాకెట్ ద్వారా 104 ఉపగ్రహాలు ప్రయోగించి ప్రపంచ రికార్డు సాధించిన ఘనత ఇస్రోకి దక్కిందన్నారు. అలాగే దేశంలో మొట్టమొదటి ప్రైవేట్ రాకెట్ అయిన విక్రం ఎస్ ప్రయోగం దేశ సాంకేతిక నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటిందని పేర్కొన్నారు. డిజిటల్ ఇండియా ద్వారా లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా నిధులు జమయ్యేలా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఈశాన్య రాష్ట్రాల్లో తిరుగుబాట్లకు ముగింపు పలికే విధంగా శాంతి పరిరక్షణ చర్యలు తీసుకున్నామని ఆఫ్స్పా చట్టాన్ని 75% ప్రాంతాల్లో ఉపసంహరించామని ప్రాంతీయ స్థాయిలో శాంతిని నెలకొల్పామని అన్నారు. గిరిజనులకు మద్దతుగా మిషన్ ఆర్గానిక్ వాల్యూచెయిన్ ద్వారా లక్షల మంది ఆదివాసీ రైతులకు శిక్షణ, మార్కెట్ మద్దతు కల్పించామని వివరించారు.ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా 31 కోట్ల మందికి ఉచిత రేషన్ అందించామని, 4 కోట్ల పేదలకు ఇళ్లను కట్టిచ్చామని, 15 కోట్ల గ్రామీణ కుటుంబాలకు నల్లా కనెక్షన్లు ఇచ్చామని, ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ.5 లక్షల ఆరోగ్య భీమా కల్పించామని వివరించారు. ఇది పేదలకు ఆరోగ్య భద్రతను కల్పించేందుకు కేంద్రం తీసుకున్న సాహసిక



నిర్ణయమన్నారు.రైతులకు కేంద్రం అండగా నిలుస్తోందని, పంటల కనీస మద్దతు ధరలను పెంచుతూ పెద్ద ఎత్తున కొనుగోళ్లు చేపట్టామని, పసుపు, పప్పుదినుసుల కొనుగోళ్లలో గత పాలనలతో పోలిస్తే చాలా ఎక్కువగా చెల్లించినట్టు వివరించారు. వ్యవసాయ బీమా పథకం ద్వారా లక్షలాది రైతులకు నష్టపరిహారం అందించామని అన్నారు. అనంతరం మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి కూడలిలో 11 మొక్కలు నాటడం జరిగింది కార్యక్రమానికి బీజేపీ నేతలు నల్లగట్టు ప్రవీణ్ గడ్డం వెంకటేశ్వర్లు రజిని రెడ్డి మందడపు సుబ్బారావు మట్టా దుర్గా ప్రసాద్ రెడ్డి మేకల నాగేందర్ రవిరాథోడ్ మహేందర్ వీరన్న తిరుమలాయపాలెం మండల కన్వీనర్ ఇందురి మహేష్ నలగట్టు ఉపేందర్ లక్ష్మారెడ్డి మన్నె కృష్ణారావు కోటి హనుమంతరావు భువనసి దుర్గారావు బాజా రామకృష్ణ మల్లెబోయిన గోవిందరావు జిల్లా చక్రపాణి మణి కందరబోయిన వెంకటరమణ సూర్యపెల్లి జ్ఞాన రత్నం కళ్యాణం నాగేశ్వరరావు కూరపాటి రామాచారి ఉడుం మూడు రమేష్ గెల్లా నాగసాయి పాల్గొన్నారు.

# నేలకొండపల్లి టీ స్టాల్ లో కందాల మాటామంతి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

పాలేరు మాజీ శాసన సభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి నేలకొండపల్లి మండలంలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించారు. అనంతరం నేలకొండపల్లి మండల కేంద్రంలో తారా టీ స్టాల్ లో పార్టీ కార్యకర్తలతో నాయకులతో సరదాగా టీ త్రాగుతూ కలివిడిగా మాట్లాడారు. అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య సొసైటీ చైర్మన్ సైదిరెడ్డి మైనార్టీ సెల్ నాయకులు వాజిద్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు లింగస్వామి కమ్మదన ప్రవీణ్ మాదాస్ ఆదాం రాంబాబు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలి






### అదనపు జిల్లా జడ్జి వేణు

### 214 కేసుల పరిష్కారం

**మిర్యాలగూడ జూన్ 14 అక్షిత ప్రతినిధి :**

దీర్ఘకాలికంగా న్యాయస్థానాల్లో పెండింగ్ లో ఉన్న కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవాలని మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా జడ్జి జి.వేణు అన్నారు. శనివారం స్థానిక కోర్టు సముదాయంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభిస్తూ ఆర్థిక, మానసిక వ్యయ ప్రయాసలు తగ్గి నచ్చుకునేందుకు ఇరు పక్షాలు రాజీ పడి కేసులను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. లోక్ అదాలత్ లో పరిష్కారం అనంతరం ఏ కోర్టుకు వెళ్లే అవకాశం లేదని ఇదే తుది తీర్పు అని ఆయన తెలిపారు. కేసుల్లో ఉన్న ప్రజలు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని, ప్రశాంతంగా జీవనం గడపాలని కోరారు. అనంతరం అదనపు జిల్లా జడ్జి కోర్టులో న్యాయమూర్తి వేణు, సబ్ కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి సుజయ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్ లు లోక్ అదాలత్ నిర్వహించి 214 సివిల్, క్రిమినల్, పిఎల్సి, బ్యాంకు కేసులను పరిష్కరించారు. కార్యక్రమంలో డిఎస్పి కె.రాజశేఖరరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ, ఎ.భూపతిరెడ్డి, ఎపిపి సుధాకర్, న్యాయవాదులు రాంబాబు, ఎండి. ఇబ్రాహీం, కొంక వెంకన్న, ఆర్.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు రక్షణ ఏది.. అధికారులు ఎవరికి కొమ్ముకాస్తున్నారు?

### దళితులపై దాడులు పెరిగిపోతున్నాయి

### ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వాయిస్తున్న సొంత జిల్లాలో పరిస్థితి ఇది

### దాడులను ఖండిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు

### అక్రమ కేసులు ఎత్తివేయాలి

### రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు

**కొడంగల్, అక్షిత ప్రతినిధి:**

వికారాబాద్ జిల్లాలో రోజురోజుకు దళితులపై దాడులు జరగడం పెరిగిపోతుందని,ముఖ్యమంత్రి, శాసనసభాపతి లు ప్రాతినిధ్యం వహిస్తున్న తమ సొంతజిల్లాలో ఇలాంటి పరిస్థితి దాపురించడం అమానవీయ కోణం అని ప్రజాసంఘాల నాయకులు వాపోయారు. శనివారం కొడంగల్ లోని మార్కెట్ యార్డులో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ, దళితులపై దాడులు జరుగుతుంటే, దాడులకు అడ్డుకట్ట వేసి, దళితులకు రక్షణ కల్పించాల్సిన అధికారులు అధికార పక్ష నాయకులకు కొమ్ముకాస్తు, దళితులకు న్యాయం చేయడం లేదని మండిపడ్డారు.ఇటీవల తాండూరు మండలం లోని బెల్కటూరు గ్రామంలో దళిత యువకుడి పెళ్ళి ఊరేగింపు ను అక్కడి గ్రామస్థులు అడ్డుకోవడం సరికాదని, ఈవిషయంలో తాండూరు డిఎస్పీ కార్యాలయం ముట్టడికి ప్రయత్నిస్తే,ప్రజాసంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేసి, కేసులు నమోదు చేశారని, ప్రశ్నిస్తే కేసులు పెడతారా?ప్రజాపాలనా అంటే ఇదేనా అంటూ ఘాటుగా విమర్శించారు. గత ఏప్రిల్ నెల అంబేద్కర్ జయంతి ఊరేగింపు ను కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని కుదురుమళ్ళ గ్రామంలో అడ్డుకోవడం తో పాటు దళితులను గ్రామ బహిష్కరణ చేశారని, పర్సాపూర్ గ్రామానికి చెందిన దళిత రైతు ఇస్వప్ప కు నష్టపరిహారం ఇవ్వకుండా, రైతు అనుమతి తీసుకోకుండా పొలంలో నుండి రోడ్డు వేస్తున్నారని,తనకు న్యాయం జరగాలని కోరుతున్న రైతు ఇస్వప్ప ను చంపేస్తామని,అధికార పార్టీ నాయకులు బెదిరింపులకు గురిచేస్తున్నారనీ,రేగడిమైలారం గ్రామంలో దళిత రైతు బాలప్ప పొలం నుండి కూడా రైతు అనుమతి తీసుకోకుండానే, రైతుకు నష్టపరిహారం ఇవ్వకుండానే రోడ్డు పనులు ప్రారంభించారని, రోడ్డు పనులు ఆపండని అడిగిన రైతు బాలప్ప ను గిరిజనుల చేత కొట్టించారనీ,ఈవిధంగా దళితులపై దాడులు జరుగుతున్న ఎప్పటికప్పుడు అధికారులకు విన్నవిస్తున్నామనీ,ఐనప్పటికీ దళితులకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.దళితులపై దాడులు జరుగుతుంటే అధికారులు న్యాయం చేయడం లేదని,వీటిని ముఖ్యమంత్రి, శాసనసభా స్పీకర్ పట్టించుకోవడం లేదని, ఇలాగే జరిగితే దళితులకు ఆశ్రయం ఎక్కడ?అని అసహనం వ్యక్తం చేశారు. దళితులపై దాడులు జరుగుతుంటే బిసి లు, ఎస్టీ లు ప్రేక్షక పాత్ర వహించడం సరికాదని, బహుజన పోరాటం లో బిసి లకు రాజ్యాధికారం దిశగా దళితులమైన మమ్మల్ని వాడుకుంటూన్నారనీ, దాడులు జరుగుతున్నపుడూ మాత్రం తోడుగా రావడం లేదని, ఇకనైనా బిసి లు కలిసి రావాలని కోరారు.దళిత పక్షపాతి గా చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇకనైనా దళితులపై జరుగుతున్న దాడులకు అడ్డుకట్టవేయాలన్నారు. ఇకనైనా దళితులు చైతన్యం కావాలని,ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రజాసంఘాల పిలుపు మేరకు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. వెంకటయ్య, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొత్తూరు చంద్రయ్య, అంబేద్కర్ ప్రజాసంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేష్ బాబు, డివిఎంసి మెంబర్ దస్తప్ప,కెవిన్ పిఎస్ జిల్లా నాయకులు లక్ష్మప్ప, డప్పు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.




# జూన్ 21, 22 తేదీల్లో ఖమ్మంలో ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర 4వ మహాసభలు

### -మహాసభల పోస్టర్లను ఆవిష్కరించిన సిఐటియు ఎస్ డబ్ల్యూ ఎఫ్ ప్రజాసంఘాల నాయకులు

### -ఐక్య పోరాటాల సంఘం ఎస్ డబ్ల్యూ ఎఫ్ మహాసభలను జయప్రదం చేయండి

### -ఆహ్వాన సంఘం అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు పిలుపు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఆర్టీసీలో ఐక్య పోరాటాల సంఘం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాలుగవ మహాసభలు జూన్ 21 22 తేదీల్లో ఖమ్మంలో జరగనున్నాయని మహాసభలను జయప్రదం చేయాలని ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగులకు సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.శనివారం సాయంత్రం ఖమ్మం లోని సిహెచ్ వి రామయ్య స్మారక భవనం వద్ద గుండు మాధవరావు అధ్యక్షతన జరిగిన ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర నాలుగవ మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆర్టీసీ కార్మికోద్యమాల చరిత్రలో ఐక్య పోరాటాల సంఘం గా ఆర్టీసీ కార్మికులందరి అభిమానాన్ని చూరగొన్న ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర నాలుగవ మహాసభలకు పోరాటాల గుమ్మం ఖమ్మం నగరం వేదిక కావడం సంతోషకరమన్నారు.మహాసభల జయప్రదం కోసం సహకరిస్తున్న ఆర్టీసీ ఉద్యోగ కార్మికులందరికీ ఆయన అభినందనలు తెలిపారు.ఖమ్మంలో జరుగుతున్న మహాసభలలో ఆర్టీసీ లో జరుగుతున్న పరిణామాలు కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చలు భవిష్యత్తు కార్యాచరణ రూపకల్పన జరుగుతుందన్నారు.అందుకని మహాసభల జయప్రదం కోసం ఆర్టీసీ ఉద్యోగులతో పాటు ఆర్టీసీకి అనుబంధంగా ఉన్న ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఎస్ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఖమ్మంలో జరుగుతున్న మహాసభల జయప్రదం కోసం ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యకర్తలందరూ కృషి చేస్తున్నారని అభినందించారు. జయప్రదం కోసం సహకరిస్తున్న వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్ ఏఐఆర్ టిడబ్ల్యూఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై విక్రం ఖమ్మం డిపో అధ్యక్షులు గడ్డం వెంకటయ్య,ఖమ్మం రీజనల్ ప్రచార కార్యదర్శి తోకల బాబు సిఐటియు నాయకులు మీరా రీజనల్ సహాయ కార్యదర్శి వి రమేష్ డిపో కమిటీ నాయకులు బుగ్గవీటి లింగమూర్తి గుర్రం రామారావు వి సురేష్ రంగా రామారావు తదితరులు పాల్గొన్నారు.



# లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకున్న కేసులకు శాశ్వత పరిష్కారం

## -జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి రాజగోపాల్

## -లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

## -న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

లోక్ అదాలత్ లో కేసును ఇరుపక్షాలు రాజీ చేసుకుంటే శాశ్వత పరిష్కారం లభిస్తుందనిఅంతిమ తీర్పుపై ఎటువంటి అప్పీల్ కు



అవకాశం వుండదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి రాజగోపాల్ తెలిపారు.శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయ ఆవరణలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కెవి చంద్రశేఖర్ రావు అధ్యక్షతన నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో అదనపు జిల్లా సెషన్స్ జడ్జ్ కె ఉమా దేవి బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి వెంకటేశ్వర్ రావు లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి రాజగోపాల్ మాట్లాడుతూ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని సివిల్ రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు రాజీ చేసుకోవాలని ఎటువంటి రుసుము సమయం వెచ్చించాల్సిన అవసరం లేదని తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసులు సత్వర పరిష్కారమే కాకుండా ప్రీ లిటిగేషన్ (భార్య భర్తల కేసులు డబ్బు సంబంధించిన కేసులు సివిల్ తగాదాలు) కూడా పరిష్కారం అవుతాయని అన్నారు. చెక్ బౌన్స్ కేసులు చర్చల ద్వారా లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకోవచ్చని అన్నారు.మోటార్ వాహన ప్రమాద కేసులు అక్క చెల్లెల్లు అన్నదమ్ముల కేసులు భార్య భర్తల మధ్య వివాద కేసులను లోక్ అదాలత్ ద్వారా సెటిల్మెంట్ చేసుకోవాలని అన్నారు. న్యాయ సేవా సంస్థ కోర్టు దగ్గర రెగ్యులర్ గా అందుబాటులో ఉంటుందని మన దగ్గర స్పెషల్ మీడియేషన్ సెంటర్ శిక్షణ పొందిన మీడియేటర్స్ కూడా ఉన్నారని వారి సహకారంతో కేసులు పరిష్కరించుకోవచ్చని అన్నారు.లోక్ అదాలత్ ద్వారా ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 3 వేల 500 సివిల్ క్రిమినల్ కేసులను రాజీ చేసామని తెలిపారు. 62 మోటార్ వెహికల్ ప్రమాద కేసులలో రాజీ ద్వారా 2 కోట్ల 80 లక్షల పరిహారం ఇప్పించడం జరిగిందని అన్నారు.లోక్ అదాలత్ లో కక్షిదారులు భీమా కంపెనీలు కూర్చొని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. న్యాయవాదులు వ్యవస్థలో ఒక భాగమని వారి సహకారంతో కక్షిదారులకు మంచి తీర్పు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. లోక్ అదాలత్ ను కక్షిదారులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రజల హక్కులను కాపాడే పవిత్ర బాధ్యత న్యాయవాదులకు ఉంటుందని అన్నారు. న్యాయవాద సేవలను ప్రతి ఒక్కరు గుర్తించాలని అన్నారు.లోక్ ఆదాలత్ ద్వారా ప్రజల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అనవసరంగా ప్రైవేట్ సెటిల్మెంట్స్ చేసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు.రోడ్డు ప్రమాదంలో కుమారుడిని కోల్పోయిన వృద్ధ మహిళ గొడ్ల రత్తమ్మ తరపున న్యాయవాది ఇమ్మడి లక్ష్మీనారాయణ కేసు దాఖలు చేయగా సత్వర పరిష్కారం చేసి హెచ్డిఎఫ్సి బ్యాంకు ద్వారా 11 లక్షల 50 వేల రూపాయలకు అవార్డ్ అందజేశారు. భవాని వీరభద్రం భార్య భర్తల వివాదానికి సంబంధించిన కేసు రాజీ ద్వారా పరిష్కరించడం జరిగింది.అనంతరం పాత్రికేయులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కోర్టు పరిధి లోనే కాకుండా సత్తుపల్లి మధిర కోర్టులలో కూడా జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ సూచనలు సలహా మేరకు జాతీయ లోక్ అదాలత్ జరుపుకుంటున్నామని అన్నారు.సివిల్ కేసుల పరిష్కారానికి వీటిని వినియోగించుకోవచ్చని అన్నారు. మనకు సమయం ఆదా అవుతుందని అన్నారు. రాజీ చేసుకోవాల్సిన క్రిమినల్ కేసులు చెక్కు బౌన్స్ కేసులకు కూడా సెటిల్ చేయడం జరుగుతుందని అన్నారు. లోక్ అదాలత్ వల్ల ప్రజలలో మంచి వాతావరణం ఏర్పడుతుందని వివాదాలు తగ్గిపోతాయని అన్నారు. ప్రశాంత వాతావరణం ఉంటే అభివృద్ధి వేగవంతం అవుతుందని రాజీ మార్గమే రాజ మార్గమని అన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు కర్రి ఉమాదేవి దేవినేని రామప్రసాదరావు వి శీనయ్య యం అర్చన కుమారి యం కల్పన టి మురళి మోహన్ కేవి చంద్ర శేఖర్ రావు కాసరగడ్డ దీప బెక్కమ్ రజని ఏపూరి బిందు ప్రియ వి మాధవి బి నాగ లక్ష్మి బార్ అసోసియేషన్ గద్దల దిలిప్ కుమార్ కార్యవర్గ సభ్యులు న్యాయవాదులు ఇన్సూరెన్స్ కంపెని న్యాయవాదులు బండారుపల్లి గంగాధర్ పి సంధ్య రాణి కొత్తపల్లి రామారావు స్వర్ణ రాంబాబు మందడపు శీనివాసరావు న్యాయ శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# విలువలకు నిదర్శనం... సుభాని

## సంతానాన్ని ప్రయోజకులుగా తండ్రి

## పితృ దినోత్సవం సందర్భంగా రిటైర్డ్ డిప్యూటీ తహశీల్దార్ సుభాని జీవితంపై ప్రత్యేకం



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

వినయం, శ్రద్ధ, సమర్పణ అనే మూడు అక్షరాలే ఆయన జీవన మూల్యాలు.గులాం సుభానీ బాధ్యతాయుతమైన ప్రభుత్వ సేవకుడు, ఒక ఆదర్శవంతమైన తండ్రి, ఒక విలువల నిష్ఠతో కూడిన వ్యక్తిత్వం. మృదుత్వంతో, మానవతావాదంతో ఎదిగారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా ప్రారంభమైన ప్రయాణం, ఆర్ఐ , డిప్యూటీ తహశీల్దార్ గా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించి, ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగిగా పలు సార్లు అవార్డును కూడా అందుకున్నారు.సరళమైన జీవితం, స్పష్టమైన ధ్యేయం, శుద్ధమైన సేవాభావంతో తన ఉద్యోగాన్ని ధర్మంగా నిలిపారు.కుటుంబ జీవితం ఆదర్శప్రాయమే.మహమూదా బేగంతో కలసి,విద్యా విలువలతో కట్టుకున్న కుటుంబం. నలుగురి సంతానంలో ముగ్గురైనలతీఫ్, మొయిాద్, వసీమా తబస్సుంను ప్రభుత్వ వైద్యులుగా,ఫరీద్ వంటి ప్రభుత్వ సేవకుని రూపంలో తన సంస్కారాన్ని చూపించారు.తనలాగే, తన నలుగురు సంతానం కూడా ప్రజల కోసం నిస్వార్థంగా సేవచేసే విధంగా ప్రేరేపించి తీర్చిదిద్దారు.ఆయన జీవితం ఒక సందేశం బాధ్యత అంటే ఏమిటో చూపించిన బోధకుడు, నిజాయితీతో జీవించగల పరిపూర్ణ పురుషుడు,తన పిల్లలకు ప్రేరణ, సమాజానికి ఆదర్శం నిలిచారు.

## పల్లా కోలుకోవాలని రాజన్న కి కోడె మొక్కు

చేర్యాల, అక్షిత ప్రతినిధి: జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ఇటీవల ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో కాలుకు గాయమైనందున, శనివారం ఎమ్మెల్యే పల్లా త్వరగా కోలుకోవాలని కోరుతూ వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి కీ కోడె కట్టి మొక్కు చెల్లించుకున్న బీఆర్ఎస్ పార్టీ చేర్యాల మండల యువజన విభాగం అధ్యక్షులు ఆకుల రాజేష్ గౌడ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎల్లప్పుడూ జనగామ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కష్ట సుఖల్లో ఉండే నాయకుడు పల్లా కి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని, వేములవాడ రాజన్న స్వామి ఆశీస్సులతో ఆయన తొందరగా కోలుకొని తిరిగి ప్రజాక్షేత్రంలో పాల్గొనే శక్తిని పూర్తి ఆరోగ్యాన్ని ఇవ్వాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్టు తెలిపారు.



# ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలి...!

## ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించాలి...!!

## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి...!!!




**జనగామ, అక్షిత ప్రతినిధి:**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు ఉపాధ్యాయ సమస్యల పట్ల అనుసరిస్తున్న ఉదాసీనత ఇప్పటికైనా విడనాడాలని... తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి డిమాండ్ చేశారు. శనివారం రోజు జనగామ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ సమావేశానికి సంఘ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు అధ్యక్షత వహించగా... ముఖ్య అతిథిగా విచ్చేసిన రవి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలం అవుతున్నప్పటికీ.... విద్యా రంగంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని... ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని... పాఠశాల విద్యారంగ సమస్యలు పేరుకొనిపోతున్నాయని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖలో అనేక స్థాయిల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వందలాది ఎంఈఓల పోస్టులు... రెండు వందలకు పైగా ఉప విద్యాధికారి పోస్టులు... డైట్ కళాశాల అధ్యాపకుల పోస్టులు... బీఎడ్ అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.తరగతి కి ఒక ఉపాధ్యాయుని నియమించి ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రులకు నమ్మకం కల్పించాలని, రెండున్నర ఏండ్ల నుండి వేతన సవరణ జాడే లేదని విమర్శించారు... ఊరు బడి నోరు నొక్కుతూ కార్యకర్తల కాంట్రాక్టుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూళ్ళు... పబ్లిక్ స్కూళ్ళు తెరుస్తామని చెప్పడం శోచనీయం అన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం అధిక నిధులు వెచ్చించాలని కోరారు... గురుకుల కళాశాలల్లో ప్రతి విద్యార్థి మీద లక్ష రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల లోని విద్యార్థులకు మాత్రం అరకొర నిధులు ఇస్తూ వివక్ష చూపిస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల బాధ్యత మరింత పెరిగిందని , పాఠశాలలను, విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన మీద ఉందని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ మాట్లాడుతూ... పాఠశాలలో ఉచిత విద్యుత్ సౌకర్యం.. సర్వీస్ పర్సన్ నియామకం హర్షణీయం అయినప్పటికీ క్షేత్రస్థాయిలో పాఠశాలల్లో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయన్నారు... ఇప్పటికీ చాలా పాఠశాలల్లో టాయిలెట్ల వసతి... మంచినీటి సరఫరా లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎఫ్ డబ్ల్యు ఎఫ్ డైరెక్టర్ ఆకుల శ్రీనివాస్ రావు... జిల్లా ప్రధాన కార్యదర్శి మడూరి వెంకటేష్.. జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్.. జిల్లా కోశాధికారి చిక్కుడు శ్రీనివాస్.. జిల్లా ఎఫ్ డబ్ల్యు ఎఫ్ కన్వీనర్ గూడెల్లి కృష్ణ... జిల్లా కార్యదర్శులు మెంతుల శ్రీనివాస్.. తోట వెంకటేశ్వర్లు.. కృష్ణమూర్తి.. తాల్లపెల్లి నీలకంఠం.. కటకం సుధీర్ రెడ్డి.. దేవీసింగ్..వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు..జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి వివిధ పార్టీ ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

**వరంగల్,అక్షిత బ్యూరో:**

మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపుమేరకు శనివారం వరంగల్ ఓంకార్ భవన్ లో ఆ పార్టీల జిల్లా నాయకులు సభ నిర్వహించారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గంగుల దయాకర్ సిపిఎం జిల్లా నాయకులు వలదాసు దుర్గయ్య సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి యాదగిరి న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు నున్న అప్పారావు సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు మోడెం మల్లేశం ,పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు రమేష్ చందర్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ హనుమకొండ వరంగల్ జిల్లా అధ్యక్షులు జనగాం కుమార స్వామి భారత్ బచావో జిల్లా నాయకులు ప్రవీణ్ రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు జన్ను కుమారస్వామి తదితరులు మాట్లాడారు. వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ,అమిత్ షా ప్రభుత్వం మధ్య భారతంలో మావోయిస్టుల అణచివేత పేరున వందల మంది మావోయిస్టులు ఆదివాసులను చంపి వేస్తున్నది. రాజ్యాంగ ప్రకారం నడవాల్సిన బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక శక్తిగా పనిచేస్తుందని వారు విమర్శించారు . ప్రజాస్వామ్యం పట్ల మోడీకి గౌరవం లేదని బడా కార్పొరేట్ శక్తులు అయిన అంబానీ ఆదానిలకు అనుకూలంగా పరిపాలన సాగిస్తుందని వారు ధ్వజమెత్తారు. మావోయిస్టులు శాంతి చేర్చలకు సిద్ధమని ప్రకటించినా మోడీ ప్రభుత్వం యొక్క హత్యాకాండ ఆగలేదని వారన్నారు. ఆదివాసీలు మావోయిస్టులు ఈ దేశ పౌరులు కాదా అని ప్రశ్నించారు?గతంలో దేశంలో వివిధ ప్రాంతాల్లో పనిచేసిన ఉద్యమ సంస్థలతో చర్చలు జరిపిన సందర్భాలు ఉన్నాయని ఇప్పుడు మాత్రం మోడీ ప్రభుత్వం చర్చలకు తావు లేకుండా నిరంకుశ విధానాలను అమలు చేస్తున్నదని వారు అన్నారు.



మావోయిస్టుల ఆదివాసుల హననాన్ని ఆపివేసి వారితో చర్చలు జరపాలని వెంటనే కాల్పుల విరమణ ప్రకటించాలని ఆపరేషన్ కగార్ ను ఆపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

### ర్యాలీని అడ్డుకున్న పోలీసులు

అనంతరం ఆయా పార్టీ ప్రజాసంఘాల నాయకులుఓంకార్ భవన్ నుండి వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ జంక్షన్ వరకుర్యాలీ తీయడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. కొంతసేపు పోలీసులకు నాయకులకు మధ్య వాగ్వాదం జరిగింది. అక్కడే మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్ నగర కార్యదర్శి బాశుమియా, ఎం సి పి ఐ యు నగర కార్యదర్శి సుంచు జగదీష్ న్యూ డెమోక్రసీ నాయకులతోపాటు ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# చౌళ్ల రామారం లో అమ్మ మాట.. అంగన్వాడి బాట

**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి:**

అడ్డగూడూరు మండల పరిధిలోని చౌళ్ల రామారం గ్రామంలో శనివారం అంగన్వాడి 1,2 వ కేంద్రాల ఆధ్వర్యంలో సిపిడిఓ జ్యోస్న అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మూడేళ్లు దాటిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మధురమ్మ, అంగన్వాడి టీచర్లు నిర్మల, కవిత ,ఆయలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# చేగువేరా స్ఫూర్తితో విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఉద్యమిస్తాం

చేర్యాల, అక్షిత ప్రతినిధి: ప్రపంచ యువతకు ఆదర్శప్రాయుడు అగ్రరాజ్య క్యూబన్ విముక్తి పోరాట యోధుడు గెరిల్లా పోరాట నిర్మాణకర్త కామ్రేడ్ చేగువేరా జయంతి పురస్కరించుకొని, చేర్యాల మండల కేంద్రంలో అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ చేర్యాల మండల కార్యదర్శి ఎస్కె యాసీన్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేగువేరా స్ఫూర్తితో విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఏఐఎస్ఎఫ్ ఉద్యమిస్తుందని, ప్రపంచ యువతకు ఆదర్శప్రాయుడు క్యూబన్ విముక్తి పోరాట యోధుడు పెట్టుబడుదారి సామ్రాజ్యవాద కాంక్ష కలిగిన అమెరికా దురాగతాలను ఎండగట్టి క్యూబా దేశాన్ని విముక్తి మార్గం వైపు గేరిల్ల పోరాటాన్ని నిర్మాణం చేసి ఆదేశ ప్రజలను అగ్రరాజ్యంపై విప్లవ పోరాటానికి సన్నద్ధం చేసిన డాక్టర్ కామ్రేడ్ చేగువేరా అని అన్నారు. ఆయన స్ఫూర్తితో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహిస్తామని తెలియజేశారు ఎంతోమంది చేగువేరాలాగా జీవించాలని ఆయన ఆచరించిన సిద్ధాంతాలను వెంటపట్టుకుని సమాజంలో అసమానతలను దోపిడీని ఎదిరించి ఉద్యమాలు నడపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చేర్యాల మండల టిఆర్ఎస్ నాయకులు మంగోలు తేజ, ఎర్ర మైస గల్ల లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



# బంజారా బిడ్డ మరువదు ఈ గడ్డ

## -ఎల్ హెచ్ పిఎస్ నేత భద్రూ నాయక్ ఆద్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కు ఘన నివాళులు

## -మదన్ లాల్ సంస్మరణ సభకు హాజరైన పలువురు సామాజిక ఉద్యమకారులు

## మదన్ లాల్ ఆశయ సాధనకు పాటు పడదామని ప్రతిజ్ఞ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తన చివరి శ్వాస వరకు గిరిజనుల హక్కుల కోసం. గిరిజనుల సంక్షేమం కోసం. వైరా నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం పరితపించిన మహా నేత బంజారా ముద్దుబిడ్డ వైరా మాజీ ఎమ్మెల్యే భానోత్ మదన్ లాల్ అకాల మరణం గిరిజన ఉద్యమాలకు ఆయా శ్రేణులకు తీరని లోటని వారన్నారు. రఘునాథపాలెం మండలం ఈర్లపూడి అనే చిన్న గ్రామం నుంచి తొలుత ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎదిగారని అన్నారు. ప్రజల కోసం చేసిన ఉద్యమాల ఫలితంగా తాను కేసుల పాలై సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగాన్ని సైతం రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకును సాధించి కూడా ప్రజల కోసం పదవిని త్యాగం చేయాల్సి వచ్చింది అని గుర్తు చేశారు. తను ప్రాతినిధ్యం వహిస్తున్న వైరా నియోజకవర్గంలో పాటు తను పుట్టి పెరిగిన రఘునాథపాలెం మండలాన్ని సైతం అన్ని విధాలుగా సమగ్ర అభివృద్ధి చేసిన ఘనత బానోత్ మదన్ లాల్ దే అని అన్నారు. ఖమ్మం నగరం నడిబొడ్డున బంజారా భవన్ నిర్మాణానికి స్థల సేకరణ లోను భవన నిర్మాణాన్ని చేపట్టడంలోనూ మదన్ లాల్ ఎంతో కృషి చేశారని పలువురు గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయాలను ఆయన ఆలోచనలను ప్రజలలోకి తీసుకెళ్లి ఆయన గురించి చైతన్యం కలిగించడంతోపాటు ఆయన కలలుగన్న గిరిజన సంక్షేమం కోసం కృషి చేయడమే మనందరం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. ఆయన తనయుడు మృగేందర్ లాల్ ఐఏఎస్ ఆఫీసర్ కావాలని ఎన్నో కలలుగని నిజం చేసుకున్నారని గుర్తు చేశారు. ఆనందంగా కుటుంబంతో గడపాల్సిన సమయంలో ఆయన తిరిగినాని లోకాలకు వెళ్లడం ఆయన కుటుంబానికి తీరని నష్టమని అయినా ఆయన కుటుంబానికి మనందరం అండగా నిలుస్తామని ఒకరికొకరు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మృతి చెందిన మృతులకు మదన్ లాల్ మృతికి సూచనగా రెండు నిమిషాలు మౌనం



సమకాలిన రాజకీయాలకు తీరనిలోటని బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎస్బీఐటీ విద్యా సంస్థల అధినేత ఆర్జెసి కృష్ణ మదన్ లాల్ సోదరుడు భానోత్ సుందర్ లాల్ డీసిసిబి మాజీ చైర్మన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కూరాకుల నాగభూషణం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు మాల మహానాడు రాష్ట్ర నాయకులు గుంతేటి వీరభద్రం మహిళా న్యాయవాది షేక్ నజీమా గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి వీరన్న నాయక్ అన్నారు. శనివారం ఖమ్మం లోని జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు భానోత్ బద్రు నాయక్ అధ్యక్షతన మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ సంస్మరణ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లాకు చెందిన వివిధ సామాజిక సంఘాల ప్రముఖులు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు బహుజన సంఘాల నాయకులు న్యాయవాదులు జర్నలిస్టులు మహిళా సంఘాలు సహా కవులు రచయితలు గాయకులు పలువురు ప్రముఖులు హాజరయ్యారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యేగా ఉన్న సందర్భంగానూ తాను ఎమ్మెల్యేగా లేకపోయినా ప్రజల అభివృద్ధి కోసం భానోత్ మదన్ లాల్ అలుపెరగని కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ప్రధానంగా సాధారణ పేద కుటుంబం నుంచి వచ్చిన మదన్ లాల్ ఆత్మవిశ్వాసంతో అంచలంచలుగా ఎదిగి సమాజంలో ఎమ్మెల్యే స్థాయికి ఎదిగి తన జాతి కోసం తన జాతి సంక్షేమం కోసం శాసనసభలోను శాసనసభ బయట విశేషంగా కృషి చేశారని అన్నారు. ఆయన అకాల మరణం గిరిజన ఉద్యమాలకు దళిత బహుజన సామాజిక వర్గాల ఐక్య పోరాటాలకు పాటించిన అనంతరం మదన్ లాల్ చిత్రపటానికి నివాళులర్పించి ఆయన సంస్మరణ సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీరన్న నాయక్ శోభన్ నాయక్ లక్ష్మణ్ నాయక్ బీ పీ నాయక్ ఉపేంద్ర బాయి శంకర్ నాయక్ భీముడు నాయక్ మంగ్యా నాయక్ శ్రీనివాస్ నాయక్ నెహ్రూ నాయక్ సుశీల భాయి జ్యోతిబాయి త్రివేణి భాయి బహుజన ఉద్యమకారులు షేక్ నజీమా పి రాంబాబు నరేంద్ర కాపు ఆదినారాయణ లింగబోయిన లక్ష్మణ్ తిరుపతి యాదవ్ లలిత నాయక్ రవి నాయక్ గుండెపోగు అఖిల్ రావుల వెంకటేశ్వర్లు గొట్టిముక్కల శ్రీనివాస్ సంజీవరావు నాగేశ్వరరావు వీరనారిమణుల ఆశయ సాధన సమితి కమిటీ నాయకురాలు స్పందన సరోజినీ లక్ష్మి ఝాన్సీ చందు ప్రమీల సుభద్ర నాగేంద్ర కవిత లత కోమలి తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డుభద్రత,వాహననియమనిబంధనలుపాటించకపోతే చర్యలు తప్పవు.

## కె.నరసింహ ఎస్పీ

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**



విద్యాసంస్థలు, పాఠశాలలు ప్రారంభమైనాయి ఈ సందర్భంగా పాఠశాలలకు విద్యార్థులను రవాణా చేసే వాహనాలు మంచి కండిషన్ లో ఉండాలని, వాహనాల నిర్వహణలోనియమనిబంధనలు పాటించాలని, స్థితిగతులను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలి, లోపాలు సవరించుకోవాలి అని జిల్లా ఎస్పీ నరసింహ విద్యాసంస్థల యాజమాన్యాలను, వాహనాల యజమానులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యాసంస్థలకు విద్యార్థులను రవాణా చేస్తున్నటువంటి బస్సులు, వ్యానులు, ఆటోలు, ఇతర రవాణ తరహా వాహనాలు ఏవైనా మంచి కండిషన్ లో ఉండాలని, వాటి నడిపే డ్రైవర్లు మంచి నైపుణ్యం కలిగి క్రమశిక్షణతో వాహనాలు నడపాలిఅన్నారు. వాహనసామర్ధ్యానికి మించి పిల్లలను రవాణా చేయవద్దు అన్నారు. వాహనాల్లో మ్యూజిక్ పరికరాలు ఉపయోగించవద్దు అని అన్నారు. అతివేగంగా వాహనాలు నడపవద్దు, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు, రోడ్డు క్రాసింగ్ ల వద్ద అత్యంత జాగ్రత్తగా ఉండాలిఅన్నారు. విద్యార్థులను తీసుకొచ్చే క్రమంలో అసభ్యంగా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠినంగా చర్యలు తీసుకుంటాంఅనిహెచ్చరించారు. పోలీసుతనిఖీలునిర్వహిస్తాం,నిభందనలు పాటించకపోతే చర్యలు తప్పవు అన్నారు. పిల్లల తల్లిదండ్రులు కూడా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

# చెరువుకుంటల మట్టిని అక్రమ తవ్వకాల పై రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం...

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలలో చెరువు శిఖం.. కుంటల... భూములలో..... అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్న...?ప్రభుత్వ రెవెన్యూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని...సిపిఎం బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ ఆరోపించారు. సిపిఎం కార్యాలయంలో శనివారం రోజు ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ... పలు గ్రామాలలో చెరువు మట్టిని రవాణా చేస్తూ... ఇటుక బట్టీలు పెడుతూ... అలాగే కలపను అక్రమంగా తరలిస్తున్న అలాగే ఈ బట్టీల ద్వారా పొల్యూషన్ ఏర్పడి రోడ్ల పైన వెళ్తున్నటువంటి వాహనదారులకు... ఇబ్బందులు కలిగిస్తున్న అధికారులు పట్టించుకోవడం..శోచనీయమని అన్నారు. ఈ మండలంలో మట్టిని.. కలపను... అక్రమంగా తరలిస్తున్న... వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. చెరువులో మట్టి తీయడం వలన తొందరగా చెరువులు ఎండిపోయే ప్రమాదం ఉందని వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి , మిన్నెలాపురం ఎల్లయ్య, రామగళ్ళ అశోక్, నాయకులు నడిగట్టి నరసింహులు, సుధాకర్, మనోహర్, గుండు రవి తదితరులు పాల్గొన్నారు.



# రక్తదాతలందరూ ప్రాణదాతలే





## కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**

రక్తదాతలందరూ ప్రాణదాతలని, ఇది సామాజిక బాధ్యత అనిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవ సందర్భంగా శనివారం వరంగల్ లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం అనేది అన్ని దానాల కంటే గొప్ప దానం అని అన్నారు. రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చినప్పుడే ఆపద సమయంలో ఉపయోగ పడుతుందని, రక్తం ఏ సమయంలో ఎప్పుడు అవసరం అవుతుందో ఎవరికి తెలియదన్నారు. ప్రమాదాల బారిన పడిన సమయంలో, రక్తహీనతతో బాధపడుతున్న వారికి ఇలా రకరకాల సమయాల్లో రక్తం అవసరమవుతుందని, ఐఎం ఏ, స్వచ్ఛంద సంస్థలు రక్తదానాల శిబిరాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఆపదలో ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తున్నాయని, జిల్లాలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు రక్తదానం శిబిరాలు నిర్వహించటం అత్యవసర పరిస్థితిలో రక్తం అవసరం ఉంటే స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు ఫోన్ చేస్తే వెంటనే స్పందిస్తారని అన్నారు. రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్త దానం చేసిన 52 మంది డాక్టర్లు, మెడికల్ రిప్రజెంటేటివ్ లకు కలెక్టర్ సర్టిఫికెట్లు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ నాగార్జున రెడ్డి, జనరల్ సెక్రెటరీ డాక్టర్ అజిత్ భాషా, ట్రెజరర్ డాక్టర్ శిరీష్, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్, యువ నేతాజీ ఫౌండేషన్ ప్రతినిధులు అరుణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి బి.సి సంఘం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, హరిశంకర్ గౌడ్ లకు సంపూర్ణ మద్దతు..

**అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్,**

**ప్రధాన కార్యదర్శి పటేల్ కృష్ణ**



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బిసి సంఘం అధ్యక్షులు అడ్వకేట్ బండారి రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పటేల్ కృష్ణ అధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నని, తెలంగాణ బీసీ పోలిటికల్ జెఏసి కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ లని కలిసి బి.సి ఉద్యమానికి సంపూర్ణ మద్దతుగా ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. డివిజన్ ల వారిగా కమిటీ వేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. బీసీల రాజ్యాధికార కోసం చేసే పోరాటంలో మీరందరూ ముందు వరుసలో ఉండాలని నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పోలిటికల్ జెఏసి నాయకులు బందారపు నర్సయ్య, బీసీ నాయకులు నిజాంపేట మాజీ ఎంపీటీసీ కె.సురేష్ యాదవ్, శేరిలింగంపల్లి మహిళా కో ఆర్డినేటర్ కె లలిత రాణి, శేరిలింగంపల్లి ఉపాధ్యక్షులు ఏం.నర్సింగ్ మదిరాజ్, కొండాపూర్ బీసి సంఘం అధ్యక్షురాలు బి.విజయలక్ష్మి, కొండాపూర్ ప్రధాన కార్యదర్శి వై రాజు, సెక్రెటరీ శ్రీనివాస్ ఎస్. 111డివిజన్ అధ్యక్షురా లు యు.సంగమ్మ, ఈసీ మెంబెర్ జి.మంగు బాయి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదేవి టాకీస్ అమీన్ పూర్ బంధం కొమ్ము కనెక్టివిటీ రోడ్ పనులను వెంటనే ప్రారంభించాలని బీజేపీ నిరసన..

**- శంకుస్థాపన ఐతే చేశారు గానీ పనులు ఎక్కడ సారు..**

**- పనులు ప్రారంభించి పూర్తి చేసే వరకు ఈ పోరాటం ఆగదు –**

**కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్**

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్ డివిజన్, శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్, బంధంకొమ్ము వరకు కలిపే కనెక్టివిటీ రోడ్ పనులు త్వరగా పూర్తి చేయాలనీ బీజేపీ నాయకులు అన్నారు. రోడ్డు పనుల కోసం 2018 లో శంకుస్థాపన చేసి దాదాపు 7 సంవత్సరాలు కావొస్తున్న పనులు ప్రారంభించక పోవడం వల్ల ప్రజలు రోజు నరకయాతన చూస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చుట్టుప్రక్కల కాలనీ వాసులు తెలియజేసిన నేపథ్యంలో రోడ్ పనులు తక్షణమే ప్రారంభించి వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చిరెడ్డి అధ్యక్షతన, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు, బీజేపీ నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ వరకు రోడ్ 15/07/2018 లో 4 కోట్ల మంజూరు అయ్యి శంకుస్థాపన చేశారనీ గుర్తుచేస్తూ దాదాపు 7 సంవత్సరాలు కావొస్తున్న పనులు ప్రారంభించడం చేతగాని ఎమ్మెల్యే అని ఎద్దేవా చేశారు, గతంలో పంచాయతీ ఉన్న సమయంలోనే ముంబై – నాగపూర్ హైవే కొరకు 150 ఫీట్ రేడియల్ రోడ్ ప్రపోజల్ ఉన్న రహదారి అని, అసలు బిహెచ్ఈఎల్ నుండి వయా శ్రీదేవి థియేటర్, అమీన్ పూర్ బంధం కొమ్ము వరకు జీహెచ్ఎంసీ 45 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇవికాక గత ప్రభుత్వంలో టి యూ ఎఫ్ డీసీ ద్వారా 17 కోట్లు, ఎస్ డీ ఎఫ్ ద్వారా 7 కోట్ల నిధులు, మంజూరు అవ్వగా పటాన్ చెరువు ఎమ్మెల్యే మాత్రం అమీన్ పూర్ మున్సిపాలిటీ లో పనులు చేయించుకుంటున్నారన్నారని, కానీ మన దగ్గర 2 కిలోమీటర్ల రోడ్ పనులు మాత్రం ప్రారంభం కాలేదన్నారు. ప్రతి రోజూ కొన్ని వేల సంఖ్యలో వాహనాలు, చుట్టూ ప్రక్కల దాదాపు 100 కాలనీల ప్రజలు తిరిగే ప్రాంతం కావడం వల్ల ప్రజలు ప్రతి రోజూ నరకం చూస్తున్నారని, ఇది ప్రభుత్వాల చేతకాని తనమా, ప్రజలు అధికారం ఇచ్చిన ఎమ్మెల్యే చేతగాని తనమా లేకా అధికారుల నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు, ఎమ్మెల్యే ఏమో అభివృద్ధి కోసం పార్టీలు మారతారని , అప్పటి నుండి ఇప్పటి దాకా అభివృద్ధి కోసం అన్ని పార్టీలు మారారు కానీ అభివృద్ధి పనులు మాత్రం ముందుకు వెళ్లడం లేదని ఆరోపించారు, తక్షణమే రోడ్ పనులు ప్రారంభించి త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని,లేని పక్షంలో రోడ్ పనులు ప్రారంభించే వరకు ప్రజల తరపున రాస్తారోకోలు ధర్నాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు, మన ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రఘునందన్ రావు గలతో మాట్లాడి వారితో కలిసి పర్యటించి వీలైనంత త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో రవీందర్ రావు, రాఘవేందర్ రావు, నాగులు గౌడ్, బుచ్చిరెడ్డి , సూ ర్య శ్రీశైలం, వి.శ్రీనివాస్ రెడ్డి, జీ.రామ్ రెడ్డి, జీ. రాధాకృష్ణ యాదవ్, ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, బి. మహేష్ యాదవ్, మాణిక్ రావు, ఆంజనేయులు, నరేందర్ రెడ్డి, మన్నే దత్తు, కృష్ణ కాంత్ నారాయణ రెడ్డి, డాక్టర్ వంశీ, సింధూ రెడ్డి, గుండె గణేష్ ముదిరాజ్, చారి, జితేందర్, రాజు శెట్టి, పద్మ, వినయ, స్రవంతి, వెంకటేష్, చంద్రసమౌళి, విద్యా నగర్, సురక్ష ఎన్ క్లేవ్ రాజేందర్ రెడ్డి నగర్, పద్మజ నగర్ కాలనీ, వేమన రెడ్డి కాలనీ వాసులు పాల్గొన్నారు.



# పట్టుదలతో చదివి ర్యాంకు సాధించి సైంటిస్ట్ గా మాతృదేశానికి సేవలు అందించడమే లక్ష్యం .

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

క్రమశిక్షణ పట్టుదలతో చదివితే,పరీక్షలలో విజయాల సాధించవచ్చు అని నిరూపించాడు ఆ విద్యార్థి. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణానికి చెందిన ఉపాధ్యాయులు యరగాని మంజుల రామానుజంగౌడ్ ల కుమారుడు హర్షిత్ గౌడ్ ఇటీవల ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్ జాతీయస్థాయి ఓబీసీ కేటగిరిలో 738 ర్యాంకు సాధించి సత్తా చాటుకున్నారు .సైంటిస్టుగా మాతృదేశానికి సేవలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం అధ్యాపకుల సూచనలతో రోజుకు



14 గంటలు కష్టపడి చదివి కోరుకున్న ర్యాంకు అనుకున్న బ్రాంచ్ సాధించినందుకు సంతోషంగా ఉన్నదని తెలిపారు.

# ఘనంగా దయానంద్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

**మియాపూర్ అక్షిత ప్రతినిధి :**

మియాపూర్ డివిజన్ కు చెందిన సీనియర్ నాయకులు గుండె దయానంద్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు డివిజన్ పరిధిలోనీ మక్త లోని గుండె గణేష్ ముదిరాజ్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. తొలుత వారిని శాలువా తో సత్కరించి కేక్ కట్ చేయించి మిత్రులు, శ్రేయోభిలాషులు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల లక్ష్మణ్ ముధిరాజ్, జాజేరావ్ శ్రీను, రాము, శేఖర్, శివ, నరేష్, పాపయ్య ముధిరాజ్, నర్సింగ్ లు పాల్గొని నిండు నూరేళ్ళు వర్ధిల్లాలి అని ఆకాంక్షించారు.

# ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించిన నిత్య గ్యాస్ట్రో అండ్ లివర్ క్లినిక్ నిర్వాహకులు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ లో ఇటీవల పెరుగుతున్న ఫ్యాటీ లివర్ రోగులను దృష్టి లో పెట్టుకుని చందానగర్ నిత్య గ్యాస్ట్రొ అండ్ లివర్ కేర్ క్లినిక్ లో ఉచిత ఫైబ్రో స్కాన్ క్యాంప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపులో నిత్యా డయాగ్నస్టిక్ సెంటర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ మిథున్ జక్కన్ మాట్లాడుతూ రక్తదానం ఆవశ్యకత గురించి విరివిగా రక్తదానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు ఈ హెల్త్ క్యాంపులో దాదాపు 50 మందికి పైగా ఉచిత ఫైబ్రో స్కాన్ పరీక్షలు నిర్వహించారు. ఈ ఫైబ్రో స్కాన్ పరీక్ష వల్ల రోగులకు అతి తక్కువ సమయం లో అత్యంత ఖచ్చితత్వంతో కాలెయం లో పెరుగుతున్న కొవ్వును కనిపెట్టే అవకాశం ఉంతుందని నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి క్యాంప్ లను తరచుగా నిర్వహిస్తున్నామని, దీని వల్ల రోగాన్ని తొందరగా కనిపెట్టి తగు జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుందని ఇలాంటి క్యాంపుల వల్ల ప్రజలకు వారు ఆరోగ్యం పట్ల మెరుగైన అవగాహన కల్పించవచ్చని ఉద్దేశంతోనే ఈ క్యాంప్ లను నిర్వహిస్తున్నామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోగలని పిలుపునిచ్చారు.

# అమీన్ పూర్ రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన చేపట్టాలి...

## పిఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీకి కాలనీవాసులు వినతిపత్రం అందజేత.,

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ వరకు త్వరలో నూతనంగా చేపట్టబోయే రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన చేపట్టాలని కాలనీ వాసులు సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది, ఈ సందర్భంగాపి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించి వెంటనే లింక్ రోడ్డు పనులు పూర్తి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది.

# సఫాయి యూనిఫాం ధరించి.. పారిశుద్ధ్య కార్మికుడిగా మారి చెత్త సేకరించిన బత్తుల

**మిర్యాలగూడ జూన్ 14 అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సఫాయి యూనిఫాం ధరించి పారిశుద్ధ్య కార్మికుడిగా మారి మున్సిపల్ చెత్త వాహనాన్ని నడుపుతూ ప్రజల నుండీ చెత్త సేకరించారు. శనివారం తెల్లవారుజామునే మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని పారిశుద్ధ్య పని తీరు ప్రత్యక్షంగా పరిశీలించే ముందు కార్మికులతో మాట్లాడారు. అంకితభావంతో పట్టణ పరిశుభ్రతకు పాటు పడాలని, రాష్ట్రంలోనే అత్యంత పరిశుభ్ర పట్టణంగా తీర్చి దిద్దాలని సలహాలు సూచనలిచ్చారు. నిర్లక్ష్యం వహించిన, పని చేయని వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు చెత్తా చెదారం సేకరించి స్వచ్ఛ మిర్యాలగూడ చేయాలని కోరారు. అధికారులు, సిబ్బంది, కార్మికులు చేతులు కలిపి ఐక్యంగా పారిశుద్ధ్యంకై పని చేస్తామని ఎమ్మెల్యే ముందు పేర్కొన్నారు. అనంతరం చెత్తా సేకరించే టాటా ఏస్ మినీ ట్రక్కును నడుపుతూ పట్టణంలో తిరుగుతు గాంధీనగర్ లో చెత్తా సేకరించారు. అనంతరం గణేష్ మార్కెట్ తదితర ప్రాంతాల్లో కాలినడకన పారిశుధ్యం పరిశీలించారు. పనులు చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను కలిసి మాట్లాడారు. మున్సిపాలిటీ దేవాలయం లాంటిదని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పని చేయలేమన్న వారు వీధుల నుండి తప్పుకోవాలన్నారు. గతంలోలా వ్యవహారం ఉండదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, జవాన్లు, కార్మికులున్నారు.



